ప్రజాశక్తి

శనివారం 3 ఆగస్టు 2024 | 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సిఆర్‌డిఎ పరిధి పునరుద్ధరణ!

- పల్నాడు అభివృద్ధి అథారిటీ నుంచి 8 మండలాలు మినహాయింపు
- పొడ పరిధి కుదింపుతో తగ్గనున్న విస్తీర్ణం
- వేమూరు, అమృతలూరు మండలాలు బుడా నుంచి తొలగింపు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

సిఆర్‌డిఎ పరిధిని పునరుద్ధరిస్తూ ప్రభుత్వం శుక్రవారం నిర్ణయం తీసుకుంది. 2015లో ఇచ్చిన జీవో 207 ప్రకారం 8,352 చదరపు కిలోమీటర్ల పరిధిలోనే సిఆర్‌డిఎ ఉంటుందని నిర్ణయించారు. ఈ మేరకు సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన సిఆర్‌డిఎ 36వ అథారిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో పరిధి కుదింపును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిపిన పలు గ్రామాలను మళ్లీ రాజధాని పరిధిలోకి తీసుకురావాల్సి ఉందని అధికారులు వివరించారు. ఈ మేరకు 2015లో జారీ చేసిన జివో 207 ప్రకారం ఏయే ప్రాంతాలు సిఆర్‌డిఎలో ఉన్నాయో వీటిని యథాతథంగా కొనసాగించాలని అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు.

మంత్రి నారాయణ, అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

రెండు ఏళ్ల క్రితం సిఆర్‌డిఎ పరిధిలో ఉన్న పెదకూరపాడు నియోజకవర్గంలోని ఐదు మండలాలు, సత్తెనపల్లి మండలం, సత్తెనపల్లి మునిసిపాలిటీ, యడ్లపాడు, రాజుపాలెం మండలంను తొలగించి పల్నాడు జిల్లాలోని మొత్తం ఎనిమిది మునిసిపాలిటీలు, 28 మండలాలు కలిపి పల్నాడు డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేస్తూ అప్పటి వైసిపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూడు రాజధానులంటూ అప్పటి ప్రభుత్వం సిఆర్‌డిఎను ముక్కలుగా చేసేందుకు ప్రయత్నించింది. ఇందులో భాగంగా మంగళగిరి కార్పొరేషన్‌ను కూడా సిఆర్‌డిఎ పరిధి నుంచి తప్పించింది. బాపట్ల జిల్లా పరిధిలోని వేమూరు, అమృతలూరు మండలాలను కూడా సిఆర్‌డిఎ పరిధి నుంచి తప్పిస్తూ వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజకవర్గాలను కలిపి మొత్తంగా బాపట్ల డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేశారు.

రాష్ట్రంలో ప్రభుత్వం మారిన ▶ 2లో

ఆపరేషన్ వికటించి మహిళ మృతి

ప్రజాశక్తి - వినుకొండ

ఆపరేషన్ వికటించి ఓ మహిళ మృతి చెందిన సంఘటన వినుకొండ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో శుక్రవారం రాత్రి జరిగింది. మృతురాలి భర్త పిలియా నాయక్ వివరాల ప్రకారం... ఈపూరు మండలం నల్లగొండ తండాకు చెందిన వడితే పద్మాభాయ్ (30) గర్భకోశ వ్యాధితో బాధపడుతూ నాలుగు రోజుల క్రితం వినుకొండలోని పల్నాడు రోడ్డు ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. గర్భసంచికి ఇన్ఫెక్షన్ కావడంతో వైద్యులు ఆపరేషన్ చేసి గర్భసంచిని తొలగించారు. నాలుగు రోజులుగా ఐసియులో ఉన్న పద్మాభాయ్‌కి

శరీరమంతా నీరు చేరి వాపు రావటంతో గమనించిన కుటుంబీకులు వైద్యులను ప్రశ్నించగా శుక్రవారం ఉదయం ▶ 2లో

దుగ్గిరాల మండలం చిలువూరు, పెదనందిపాడులో విరాళాలు సేకరిస్తున్న నాయకులు

కేరళ వరద బాధితల కోసం విరాళాలు

ప్రజాశక్తి - పెదనందిపాడు, దుగ్గిరాల

కేరళ రాష్ట్రంలో వయనాడ్ ప్రాంతంలో భారీ వర్షాలతో సంభవించిన తీవ్ర వరద ప్రభావంతో నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. శుక్రవారం పెదనందిపాడులోని దుకాణాల నుండి విరాళాలను సేకరించామని సిపిఎం మండల కార్యదర్శి డి.రమేష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జె.రామారావు, ఎం.వెంకటేశ్వర్లు, కె.వెంకటశివరావు, చుక్కా యానాదులు, డి.శ్రీనివాసరావు, ఎన్.రాజేంద్ర పాల్గొన్నారు. దుగ్గిరాల మండలం చిలువూరు సంఘీభావ నిధి వసూలు చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు అధ్యక్షులు జెట్టి బాలరాజు, నాయకులు కోటేశ్వరరావు, బిక్షాలు, అంకాలరావు పాల్గొన్నారు.

సాగర్‌లో విమానాశ్రయం

భూముల కోసం కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్‌లో 1800 ఎకరాల్లో విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నేపథ్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్ శుక్రవారం నాగార్జున సాగర్‌ను సందర్శించారు. కలెక్టర్ ఫ్లైటెక్ ఏవియేషన్‌కు చేరుకొని ఆ సంస్థ ఎమ్‌డి కెప్టెన్ మమతతో చర్చించారు. అనంతరం విమానాశ్రయం ఏర్పాటుకు కావాల్సిన భూములను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎంపిడిఒ సరోజిని, డిటిఒ శ్రీనివాసరావు, కెప్టెన్ నాని, విజయపురిసౌత్ ఎస్ఐ పట్టాభిరామయ్య ఉన్నారు.

5 నుంచి అమరావతిలో జంగిల్ క్లియరెన్స్

రూ.36.50 కోట్లతో జోన్‌ల వారీగా పనులు 2లో

4జి సిమ్‌లు పొందాలి

బిఎస్‌ఎన్‌ఎల్ జిఎం శ్రీధర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బిఎస్‌ఎన్‌ఎల్ వినియోగదారులు తమ 4జి సిమ్‌కు ఉచితంగా అప్‌గ్రేడ్ చేసుకుని 4జి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జనరల్ మేనేజర్ ఎస్.శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. బిఎస్‌ఎన్‌ఎల్ దశల వారీగా 4జి టెక్నాలజీని ప్రవేశపెడుతున్నా చాలామంది ఇప్పటికీ 2జి, 3జి సిమ్‌లు మాత్రమే ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. కష్టమర్లకు వారి ప్రాంతాల్లో 4జి సేవలు ప్రారంభించినప్పుడు అంతరాయం ఏర్పడుతుందని, నియోగదారులు సిమ్‌ను అప్ గ్రేడ్ చేసిన తర్వాత 2జి, 4జి సేవలను ఆస్వాదించవచ్చని తెలిపారు. 4జికి అప్‌గ్రేడ్ చేసిన తర్వాత 2జి సేవలు కొనసాగుతాయని తెలిపారు. సిమ్‌ను 4+ కు అప్‌గ్రేడ్ చేసుకోకుంటే 3జి సేవల్లో అంతరాయం ఏర్పడుతుందని, అందరూ అప్‌గ్రేడ్ చేసుకోవాలని సూచించారు.

రైతులు లాభపడేలా చర్యలు

దుగ్గిరాల, తెనాలిలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ పరిశీలన

ప్రజాశక్తి - దుగ్గిరాల, తెనాలి

వ్యవసాయ ఉత్పత్తులు రైతులకు లాభదాయకంగా ఉండేలా విధంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ చర్యలు చేపడుతుందని ఆ శాఖ కమిషనర్ ఎం.విజయ సునీత అన్నారు. దుగ్గిరాల, తెనాలిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులను ఆమె శుక్రవారం పరిశీలించారు. దుగ్గిరాల యార్డును సందర్శించి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులతో మాట్లాడారు. ఈ-నామ్ అమలు తీరుపై కొందరు రైతులు లేవనెత్తిన సమస్యలపై ఆమె స్పందిస్తూ.. ▶ 2లో

దుగ్గిరాలలో హమాలీలతో మాట్లాడుతున్న కమిషనర్ ఎం.విజయ సునీత

8వ వర్ధంతి

మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించి,
మా జీవితాలలో వెలుగలు నింపిన ప్రేమమూర్తి,
అనురాగం, ఆప్యాయతలనుపంచి,
మంచికి మారుపేరుగా నిలిచిన
అనురాగమూర్తి
కీ॥శే॥ బండారు ఇందిరాదేవి గారు
మా నుండి దూరమై 8 సంవత్సరాల
కాలం గడిచిన మీ మధుర స్మృతులు
మా మదిలో పదిలం.
మీ పవిత్ర ఆత్మకు శాంతి
చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ బండారు ఇందిరాదేవి
Senior Lecturer in Polytechnic
జననం : 27-09-1966 మరణం : 03-08-2016

భర్త : యస్.మల్లిఖార్జున M.Tech.
Executive Engineer,
KWD Division, Tenali
కుమార్తెలు : యస్.అమూల్య
యస్. ఐశ్వర్య
మరియు కుటుంబ సభ్యులు

ఆపరేషన్ వికటించి మహిళ మృతి

(మొదటి పేజీ తరువాయి)

తిరిగి మరో ఆపరేషన్ చేయగా కొద్దిసేపటికి పద్మాభాయ్ అపస్మారక స్థితిలోకి పోయారు. దీంతో ఆమెను ఆస్పత్రి నిర్వాహకులు అంబులెన్స్ లో నరసరావుపేట తరలించగా అక్కడ మృతిచెందారు. వైద్యుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమంటూ ఆస్పత్రి వద్ద మృతురాలి బంధువులు ఆందోళనకు దిగారు. పట్టణ సిఐ శోభన్‌బాబు పోలీస్ సిబ్బంది, ప్రత్యేక బలగాలతో ఆసుపత్రి వద్దకు వెళ్లి ఆందోళనకారులతో చర్చించి సర్ది చెప్పారు.

సిఆర్‌డిఎ పరిధి పునరుద్ధరణ!

(మొదటి పేజీ తరువాయి)

తరువాత రాజధాని అమరావతి అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమిస్తూ వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్న నేపథ్యంలో సిఆర్‌డిఎ పరిధి నుంచి తప్పించిన మండలాలు, మునిసిపాలిటీలను తిరిగి రాజధాని పరిధిలోకి తీసుకువచ్చేలా నిర్ణయం తీసుకుంటున్నామని సిఎం చంద్రబాబు శుక్రవారం జరిగిన సమీక్షలో వెల్లడించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నాలుగు లైన్లుగా కరకట్ట రోడ్డు విస్తరణపై ముందుకెళ్లాలని అధికారులను సిఎం ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌లో భూములలిచ్చిన రైతులకు ఇచ్చే కౌలును మరో ఐదేళ్ల పొడిగించాలని నిర్ణయించారు. 2015 నుంచి 2024 వరకు చెల్లించిన కౌలును మరో ఐదేళ్ల పాటు రాజధాని రైతులకు చెల్లిస్తారు. గతంలో కోర్ క్యాపిటల్ సిటీ 217 చదరపు కిలోమీటర్ల ఉండేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. ఇదే రీతిలో 54 చదరపు కిలోమీటర్లు గల నాలుగు గ్రామాలను మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో కలపగా వీటిని కూడా తిరిగి కోర్ క్యాపిటల్ సిటీలో కలుపుతూ మొత్తం 217 చదరపు కిలోమీటర్ల పరిధిగా కోర్ క్యాపిటల్ సిటీని నిర్ణయించినట్టు మునిసిపల్ మంత్రి పి.నారాయణ మీడియాకు తెలిపారు.

గతంలో టిడిపి ప్రభుత్వం సెంట్రల్ డివైడర్తో నాలుగు లేన్ల కరకట్ట రోడ్ నిర్మాణాన్ని ప్రతిపాదిస్తే, గత ప్రభుత్వం ఆ రోడ్డును రెండు లేన్లకు కుదించిందన్నారు. గతంలో నిర్ణయించినట్లుగానే కరకట్ట రోడ్డును నాలుగు లేన్ల నిర్మాణాన్ని త్వరలోనే చేపట్టేందుకు టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాపిటల్ సిటీ ఎంత వరకు ఉంటే, అంత వరకు కరకట్ట రోడ్ నిర్మాణం ఉంటుందన్నారు. 217 చదరపు కిలోమీటర్ల కోర్ క్యాపిటల్ సిటీలో తూర్పు నుండి పడమరకు ఒక రహదారి గ్రిడ్‌ను ఏర్పాటు చేసి దాన్ని జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా నిర్ణయించినట్లు చెప్పారు. కృష్ణా నదిపై ఆరు ఐకాన్ బ్రిడ్జిలు వస్తున్నాయని మంత్రి చెప్పారు.

త్వరలో పంచాయతీలకు రూ.వెయ్యి కోట్లు మంజూరు

ప్రత్తిపాడు నియోజకవర్గ సమీక్షలో ఎమ్మెల్యే రామాంజనేయులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

త్వరలోనే పంచాయతీలకు రూ. వెయ్యి కోట్లు నిధులు మంజూరు అవుతాయని ప్రాధాన్యత ప్రకారం పనులు చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రత్తిపాడు శాసన సభ్యులు రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం వట్టిచెరుకూరు మండలంలోని పుల్లడిగుంట సీతారామయ్య కళ్యాణమండపంలో నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో జల్ జీవన్ పథకన్ని వినియోగించు కోవాలన్నారు. గత ప్రభుత్వం చెప్పిన మాయ మాటలు విన్న ప్రజలు ఇళ్లు నిర్మించారని, జగనన్న కాలనీలు ఏమీ లేవన్నారు. త్వరలో ఎన్టీఆర్ కాలనీలు రానున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం మూడు సెంట్లు స్థలం, గృహనిర్మాణానికి రూ.4లక్షలు ఇస్తామన్నారు. వీటితో పాటుగా సొంత స్థలం లో ఇంటి నిర్మాణం చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాం అన్నారు. దీనికి సంబందించి తహశీల్దార్ వద్ద పొజిషన్ పత్రం పొందాలన్నారు. 2014-2019 మధ్య కాలంలో నిర్మంచబడిన ఇళ్లకు బిల్లులు కూడా మూడు నెలల లోపు చెల్లిస్తాం అన్నారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసి పని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వట్టి చెరుకురు మండల పార్టీ అధ్యక్షుడు మన్నవ పూర్ణ చంద్ర రావు,జనసేన ఇంచార్జీ కూరపాటి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ స్టేడియం అభివృద్ధి చేయండి

జిల్లా కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే నసీర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గత 50 సంవత్సరాల క్రితం నిర్మించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ప్రసిద్ధి చెందిన బ్రహ్మానంద రెడ్డి స్టేడియం ప్రస్తుతం దీనావస్థకు చేరుకుందని, తక్షణమే ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేయాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మిని కోరారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్లో ఆమెతో ప్రత్యేకంగా సమావేశమై గత పాలకులు స్టేడియంలో ఉన్న బాస్కెట్ బాల్ కోర్టులను ధ్వంసం చేశారని స్టేడియం అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్టేడియంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, ఇండోర్ స్టేడియంలో ఫ్లోరింగు , రూఫ్ పూర్తిగా దెబ్బతిన్నదని, క్రీడా పరికరాలు అందుబాటులో లేవని, జిమ్ నిర్జీవంగా ఉందని, ప్రధాన స్టేడియం ఎర్రమట్టితో ఆధునికరించవలసి ఉండగా గత ప్రభుత్వంలో స్టేడియంను గ్రావెల్ తో నింపి సర్వనాశనం చేశారని ఎమ్మెల్యే నసిర్ అన్నారు. వాకింగ్ ట్రాక్ కూడా లేదని, గతంలో ఎంతోమంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్స్ లను అందించిన ఈ స్టేడియం ఈ స్థితికి రావడానికి గత ప్రభుత్వం పట్టించుకోకపోవడమేనని తెలిపారు. నందివెలుగు రోడ్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేయాల్సిందిగా ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి త్వరగా అభివద్ధి చేయాలని ఎమ్మెల్యే నసీర్ కోరారు.

సచివాలయాల ఆకస్మిక తనిఖీ

విద్యార్థులతో మధ్యాహ్న భోజనము చేసిన ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం నగరంలోని పలు సచిలయాలను సందర్శించారు. అక్కడికి వచ్చిన ప్రజలతో ఆమె మాట్లాడారు. 43వ డివిజన్లో ఉన్న 113 ,114 సచివాలయాలను సందర్శించగా సిబ్బంది అనేకమంది అందుబాటులో లేకపోవడంతో వారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 43వ డివిజన్ లో శానిటేషన్ సమస్య తీవ్రంగా ఉన్నా పట్టించుకోవడం లేదని, ప్రతి సమస్యకు దాటవేత ధోరణి ప్రదర్శించడం సరికాదన్నారు. 43వ డివిజన్లోనే దాదాపు 50 మందికి పైగా సచివాలయ ఉద్యోగులు ఉన్నారని, వీరు క్రింది స్థాయిలో ఉన్న ఉద్యోగుల మీద అజమాయిషి చేయడానికి తప్ప సమస్య పరిష్కారానికి ఉపయోగపడరని స్థానిక నేతలు బాహాటంగా మండిపడ్డారు. తమకు ఇళ్ల పట్టాలు ఇప్పించండని సుగాలి కాలనీవాసులు ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కోరారు. 1990 సంవత్సరం నుంచి తాము ఇక్కడ నివాసం ఉంటున్నామని ఆటోలు నడుపుకొని, కూలి పనులు చేసుకుని బతికే తమకు ఇళ్ళపట్టాలు ఇప్పించాలని కోరారు. త్వరలోనే దీనిని పరిశీలించి అందరికీ న్యాయం చేస్తామన్నారు. అధికారులతో మాట్లాడుతు గత ప్రభుత్వం మాదిరిగా నిర్లక్ష్యంగా ఉంటే ఊరుకునేది లేదని, ఇది ప్రజాప్రభుత్వం అని,ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. అక్రమ పెన్షన్లు పొందుతున్న వారిని గుర్తించి, వారివి తొలగించాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అరుంధతి నగర్ ఆప్పర్ ప్రైమరీ స్కూల్ ను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్నిపరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిని అన్నంకు దొడ్డు బియ్యం వాడుతున్నట్లు గుర్తించారు. వెంటనే ఎంఈవోతో మాట్లాడి, పిల్లలకి ఇలాంటి భోజనం పెట్టటం దారుణం అని, భోజనానికి సన్నబియ్యం మాత్రమే వాడాలని కోరారు. 44వ డివిజన్ లో పలువురు పార్టీ కార్యకర్తలు 3చనిపోగా వారి పార్థివదేహానికి నివాళ్ళర్పించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. 45వ డివిజన్ లోని ముత్యాల రెడ్డి నగర్ 1వ లైన్, ఎన్టీఆర్ కాలనీలను పరిశీలించారు.

5 నుంచి అమరావతిలో జంగిల్ క్లియరెన్స్

రూ.36.50 కోట్లతో జోన్‌ల వారీగా పనులు

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని అమరావతిలో 5వ తేదీ నుంచి జంగిల్ క్లియరెన్స్ పనులు మొదలు కానున్నాయి. రాజధాని నిర్మాణానికి గతంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా 25,398 మంది రైతులు 33,400 ఎకరాలిచ్చారు. 2014-19 లో టిడిపి ప్రభుత్వ హయాంలో రాజధాని భూముల్లో జంగిల్ క్లియరెన్స్ చేపట్టింది. 2019 లో వైసిపి అధికారంలోకి వచ్చాక రాజధాని నిర్మాణ పనులను ఆపివేసింది. జంగిల్ క్లియరెన్స్ (ముళ్ళకంప, పిచ్చిమొక్కలు)ను పూర్తిగా విస్మరించింది. దీంతో పిచ్చిమొక్కలు, కంప దట్టంగా పెరిగి అమరావతి అడవిలా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జంగిల్ క్లియరెన్స్‌పై దృష్టి సారించింది. ముందుగా రహదారులను ఇరుపక్కలా 25 చోట్ల పిచ్చిమొక్కలు తొలగింపునకు చర్యలు తీసుకున్న సిఆర్‌డిఎ అధికారులు పూర్తిస్థాయిలో జంగిల్ క్లియరెన్స్‌పై దృష్టి పెట్టారు. సుమారు రూ.36.50 కోట్లతో పనులు చేయడానికి ఇటీవల టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్లు ముందుకు రావడంతో 5 నుంచి జంగిల్ క్లియరెన్స్ మొదలు కానున్నట్లు మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణ చెప్పారు. జోన్‌ల వారీగా విభజించి (ఒక్కో జోన్‌లో 250 ఎకరాలు) జంగిల్ క్లియరెన్స్ చేపట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఎల్ అండ్ టి సంస్థకు ఈ పనులు అప్పజెప్పినట్లు ప్రచారమవుతోంది.

తుమ్మపూడిలో వైద్యశిబిరం

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఇటీవల కురిసిన వర్షాల అనంతరం వాతావరణం లో వచ్చిన మార్పుతో మండలంలోని తుమ్మపూడి గ్రామంలో వైరల్ జ్వరాలు విజృంభించాయి. దీనితో అప్రమత్తమైన వైద్య సిబ్బంది వెంటనే స్పందించారు. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు రక్త నమూనాలు సేకరించారు. ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు దాదాపు 100 మంది నుండి రక్త నమూనాలు సేకరించగా ఒక్కరికి కూడా డెంగీ గానీ మలేరియా గానీ పాజిటివ్ రాలేదని వైద్యాధికారి డాక్టర్ ఇజాస్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఆశా వర్కర్లు ఏ ఏన్ ఎం లు ఇంటింటికి తిరిగి రక్త నమూనాలు సేకరించి ఉచితంగా మందులు అందజేస్తున్నారు. గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. జ్వరాలు వచ్చిన వారు వెంటనే వైద్య శిబిరానికి సంప్రదించవలసిందిగా డాక్టర్ కోరారు .ఆందోళన చెందవలసిన అవసరం లేదని వైరల్ జ్వరాలు మూడు రోజుల్లో తగ్గిపోతాయని వైద్యుల్ని సంప్రదించి మందులు తీసుకోవాల్సిందిగా కోరారు.

కొల్లిపర మండల తహశీల్దార్‌గా జి సిద్ధార్థ

ప్రజాశక్తి - కొల్లిపర : కొల్లిపర మండల తాహాశీల్దావర్‌గా జి సిద్ధార్థ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సిద్ధార్థ ప్రత్తిపాడు మండల తాసిల్దార్‌గా విధులు నిర్వహిస్తూ ఎన్నికల బదిలీలో భాగంగా గిద్దలూరు మండలానికి వెళ్లారు. అనంతరం కొల్లిపర మండల తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. తాసిల్దార్ సిద్ధార్థను ఎంపీడీవో విష్ణు ప్రసాద్ రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

జిఎంసి ఆఫీసును శుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ (ఎఫ్ఏసి) ఎస్.హరికృష్ణ అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం కమిషనర్ ఎంహెచ్ఓ మధుసూదన్, మేనేజర్ ప్రసాద్‌తో కలిసి జిఎంసి ప్రధాన కార్యాలయాన్ని పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిఎంసి ప్రధాన కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచాలని, వినియోగంలో లేని బీరువాలు, ఇతర సామగ్రిని తొలగించాలన్నారు. వ్యర్థా లను ఆఫీసు పరిసరాల్లో వేయకుండా డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయా లన్నారు. ప్రతి విభాగంలో సిబ్బంది డస్ట్‌బిన్లు విని యోగిం చాలన్నారు. కార్యాలయ పరిసరాల్లో పచ్చదనం పెంపునకు ప్రత్యేక దృష్టి సారించాలని ఏడిహెచ్ ని ఆదేశించారు.

బిసి భవన్ నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

మహాత్మా జ్యోతిబాపూలే బిసి భవన్ నిర్మాణం పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని శుక్రవారం కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో లాల్‌పురంలో 0.77 ఎకరం బిసి భవన్ కోసం కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని, దానికి అనుగుణంగా భూమిని స్వాధీనం చేసుకొని భవనం నిర్మాణానికి అప్పటి మంత్రి పుల్లారావు చేతులమీదుగా శంకుస్థాపన కూడా చేశారన్నారు. ఆ తర్వాత ప్రభుత్వం మారటంతో ఆ ప్రక్రియ నిలిచిపోయిందని, కావున మంజూరైన భవనం నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని కోరారు.

స్టాఫ్ నర్స్‌లకు ఉద్యోగోన్నతి కల్పించాలి

ప్రజాశక్తి-గుంటూరు

అర్హత కలిగిన గ్రేడ్-3 ఎఎన్‌ఎంలకు స్టాఫ్ నర్సులుగా పదోన్నతులు కల్పించాలి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష కోరారు. మెడికల్ అండ్ హెల్త్ రీజనల్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కె.సుచిత్రను ఎపిజిఇఎ నాయకులు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో స్టాఫ్‌నర్స్, గ్రేడ్-3 ఎఎన్ఎలకు పదోన్నతులు ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రహిమాన్, నగర అధ్యక్షులు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు రాధాకష్ణ, పెదరత్తయ్య, సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, జాన్, మహిళా విభాగం సహాధ్యక్షురాలు హేమలత తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని సాంబశివపేటలో గల నేషనల్ ఇంగ్లీష్ మీడియం యూపీ పాఠశాలలో ఆదివారం నరసరావుపేట నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు విజ్ఞాన కేంద్రం కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ నెల్లూరి రమేష్ తదితరులు ప్రజలకు వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రైతులు లాభపడేలా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

లోపాలుంటే సరి చేస్తామన్నారు. రికార్డులను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఇప్పటికే యార్డుకు రూ.1.24 కోట్ల ఆదాయం వచ్చిందని చెప్పారు. పసుపు అమ్మకాలను పరిశీలించి హమాలీలతో మాట్లాడారు. మహిళ హమాలీలకు మరుగుదొడ్ల సదుపాయాలు కల్పిస్తామన్నారు. యార్డుకు కొత్త కాటాలు కేటాయించాలని, గోడౌన్లు అద్దెకిస్తే తమకు పనులు లభిస్తాయని హమాలీలు చెప్పగా పరిశీలిస్తామన్నారు. యార్డుల్లో సిబ్బంది కొరత ఉందని, దీన్నీ పరిశీలిస్తామని చెప్పారు. యార్డుకు దూర ప్రాంతాల నుండి రైతులు రావడంపై హర్షం వెలిబుచ్చి వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. బీమా చేయని కోల్డ్ స్టోరేజ్ లైసెన్సులను రెన్యువల్ చేయవద్దని రాష్ట్రవ్యాప్తంగా ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం శ్రీ నీలంపాటి అమ్మవారి కోల్డ్ స్టోరేజ్ రికార్డులను పరిశీలించారు. అనంతరం తెనాలిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలోని నిమ్మకాయల మార్కెట్‌ను పరిశీలించి నిమ్మ రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మార్కెట్ యార్డులో డ్రెయినేజీ, అంతర్గత రోడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుదీకరణ వంటి పలు సమస్యలను రైతులు కమిషనర్ దృష్టికి తెచ్చారు. రైతుల అభ్యర్థన మేరకు ఆమె వెంట ఉన్న మార్కెటింగ్ శాఖ అధికారులతో మాట్లాడారు. రైతులు తమ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యనూ దశలవారీగా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. కమిషనర్‌వెంట మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ కె.రాజబాబు, దుగ్గిరాల, తెనాలి యార్డుల సెలెక్షన్ గ్రేడ్ సెక్రెటరీలు ఎన్.శ్రీనివాసరావు జె వి సుబ్బారావు ఉన్నారు.

జంగమహేశ్వరపాడులో పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి - దుర్గి

మండల పరిధిలోని జంగం మహేశ్వర పాడులో ఎన్నికల సమయంలో ఓ గృహంలో కొందరు వ్యక్తులు బాంబులు దాచిపెట్టిన సంఘటనలో ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనిలో భాగంగా గ్రామంలోని పొలాల్లో శుక్రవారం ప్రత్యేక బృందాలు క్షుణంగా తనిఖీలు చేశాయి. ఈ తనిఖీల్లో ఓ బాంబు గుర్తించినట్లు తెలిసింది. ఎన్నికల ముందు గ్రామ సమీపంలోని పొలాల్లో బాంబులను ఏమైనా తయారు చేశారా అనే కోణంలో పోలీసులు జల్లెడ పడుతున్నట్లు తెలిసింది.

పింగళి వెంకయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి

జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య జయంతి వేడుకలను మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యా లయంలో శుక్రవారం ఘనంగా నిర్వహి ంచారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకం దేశ సార్వభౌమత్వాన్ని తెలియజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మంగళగిరి మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ కార్యదర్శి కొదముల సురేష్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిల గుత్తికొండ ధనంజయరావు, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు ఊట్ల శ్రీమన్నా రాయణ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -పెదనందిపాడు రూరల్

స్థానిక పి.ఎ.ఎస్ కళాశాలలో శుక్రవారం భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలత వారి చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ జి వీరరాఘవయ్య .వైస్ ప్రిన్సిపాల్ ప్రతాప్ కుమార్. ఎన్.సి.సి అధికారి డాక్టర్ పాతూరి శ్రీనివాస్ పూల మాలలు వేసి నివాళులర్పి ంచారు కార్యక్రమంలో, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-తాడేపల్లి : విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా తాడేపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫనా నిలిపి వేస్తున్నట్లు డిఇ అక్కల సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. తాడేపల్లి పట్టణం లోని విజయవాడ క్లబ్ రోడ్డు కరకట్ట ప్రాంతం, డోలాస్ నగర్, ప్రకాష్ నగర్ నుండి శర్మ దాబా వరకు, అంబేద్కర్ కాలనీ, ముగ్గు రోడ్డు, ఎండిఒ ఆఫీసు, సాయి నగర్ కట్ట, ఉండవల్లి సెంటర్, రామకృష్ణ సినిమా హాల్ ప్రారంతం, ఇఎస్ఐ హాస్పిటల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారుల సహకరించాలని కోరారు.

దుర్గిలో గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - దుర్గి

మండలం కేంద్రమైన దుర్గిలో శుక్రవారం పోలీసులు ఓ వ్యక్తి నుంచి 100 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకుని అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సి కాలనీలో ఓ గొడవ జరుగుతున్న సమాచారాన్ని అందుకుని పోలీసులు కాలనీకి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఓ వ్యక్తి వద్ద గంజాయి గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి - నకరికల్లు

గుర్తుతెలియని యువకులు మహిళ మెడ లోని బంగారపు గొలుసును లాక్కుని పోయిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ నాగేంద్రరావు తెలిపిన వివరాల ప్రకారం గుండ్లపల్లి గ్రామానికి చెందిన పుల్లం శెట్టి నారాయణమ్మ గ్రామ ఊరి బయట పొలాలకు వెళ్లే డొంక రోడ్డులో గేదలను మేపు తుంటే గుర్తు తెలియని ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనం పై వచ్చి కారంపూడి ఎటువైపు వెళ్ళాలని ఆమెతో మాట కలిపి మెడలోని సుమారు 24 గ్రాముల బంగారపు నాన్‌తాడు లాక్కొని ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. నారాయణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గతంలో నరసింగపాడు గ్రామంలో కూడా ఇదే తరహాలో చైన్ స్నాచింగ్ సంఘటన చోటు చేసుకుందని గ్రామస్తులు తెలిపారు.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

E.P. 14/2024 in O.S.No.76/2006

బిట్వీన్ :
కూనిశెట్టి వెంకట శ్రీనివాసరావు (డైడ్) మరియు 4 గురు ఇతరులు .... DHRs/ Petitioners
పొలిశెట్టి కృష్ణమూర్తి (డైడ్) మరియు 5 గురుఇతరులు ..... Jdrs / Respondent

To,
R-2 ; పొలిశెట్టి శ్రీనివాసరావు, తండ్రి : కృష్ణమూర్తి (లేట్), వ్యాపారం, కేరాఫ్ బొజ్జ సత్యనారాయణ, డోంర్ నెం. 16-4-26, భావనారుషి ఆలయం ఎదురురోడ్డు, 4వ లైన్, సంపూర్ణమ్మ ఆలయం ప్రక్కన, సత్తెనపల్లి, పల్నాడుజిల్లా.
R-5 ; పువ్వాడ లక్ష్మి, భర్త: దినేష్, ఆర్/ఓ డోర్ నెం. 21-11-8, కేరాఫ్ అరుణ స్టీల్స్, గంటలమ్మ చెట్టు వీధి, గుంటూరు టౌన్, గుంటూరుజిల్లా.

పై నెంబరు ఇ.పి.లో రెస్పాండెంట్ 2 మరియు రెస్పాండెంటు 5 వారులు రెస్పాండెంట్స్ అయిన మీకు పైన ఇ.పి.లో నోటీసులు ఆర్డరు చేయగా పలుమార్లు మీకు కోర్టు నోటీసులు పంపగా బుద్ధిపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఇందలి DHRs/ Petitioners మీకు నోటీసులు నిమిత్తం కోర్టు వారి అనుమతితో పేపరు ప్రకటన ద్వారా నోటీసులు పంపమని ఆర్డరు జారీ చేయటమైనది. సదరు ఇ.పి.లో మీకు గల అభ్యంతరాలను మీరు స్వయంగా గానీ, లేదా నాయవాది ద్వారా గానీ ది. 9-8-2024 తేదీ లోగా మహారాజశ్రీఅదనపు సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు, నరసరావుపేట వారి సమక్షంలో వాయిదా తేదీన ఉదయం 10-30 గం.లలలోపు హాజరై తెలుపుకొన గలరు. లేనియెడల సదరు ఇ.పి.లో మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : ది.09-08-2024

దాసరి ఉదయశ్రీ,
డిహెచ్‌ఆర్ తరఫు న్యాయవాది,
నరసరావుపేట.
సెల్ :924726929

నోటీసు

IN THE COURT OF THE III ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

E.A.No.38/2022 in E.P.No.88/2017 in O.S.No.1708/2007

Between:
Kasireddy Venkata Siva Reddy & Others. **....Petitioners/DHR's**
And
Pendyala Raja Rajeswari & Others. **....Respondents/ JDR's**

To,
R-4/JDR-4: Pendyala Naga Venkata Subba Rao, S/o. Basava Anjaneyulu, R/o. Raja Rajeswari Kalyana Mandapam, Powerpeta, Eluru.
R-6/JDR-6: Atmala Umadevi, W/o. Gopala Krishnamurthy, D/o. Basava Anjaneyulu.
R-7/JDR-7: Pendyala Naga Malleswara Rao, S/o. Basava Anjaneyulu.
R-8/JDR-8: Pendyala Suryam, S/o. Basava Anjaneyulu.
R-9/JDR-9: Pendyala Rama Krishna, S/o. Loknath.
R-10/JDR-10: Pendyala Anuradha, D/o. Loknath.
R-11/JDR-11: Atmala Niranjan Kumar, S/o. Gopala Krishna Murthy, R-6/JDR-6 to R-11 /JDR-11 are R/o. Valcot data Street, Lalapet, Guntur.

పైనెంబరు ఇ.పి.లోని ఇ.ఏ.38/2022 పిటీషన్‌లో రెస్పాండెంట్లు/జె.డి.ఆర్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారిద్వారా నోటీసులు పంపించిననూ ముట్టక కాలయాపణ చేయుచున్నార నియూ ఈ పేపరు ప్రకటనద్వారా మీకు నోటీసు నిమిత్తము గాను **ది.24-08-2024** తేది నకు వాయిదావేసినారు. కావున వాయిదారోజు **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గాని, మీప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది. **(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**

వాయిదా తేది:24-08-2024

RANKA RAHUL KUMAR JAIN,
Advocate for Petitioners/DHR's,
3/7 Brodipet, Guntur. Cell: 9966277858

మహారాజశ్రీ

ఆరవ అదనపు జిల్లా జడ్జి: మార్కాపురం

<u>ఎం.వి.ఓ.పి 43/2019</u>

దుగ్గినేని వెంకట సుబ్బులు ..... పిటీషనర్
వర్సెస్
ముప్వా హనుమంతరావు మరియు ఆరుగురు ఇతరులు ..... రెస్పాండెంట్లు

టు,
ఆర్-3),
తుమ్మపూడి పిచ్చిరెడ్డి, తండ్రి: సీతారామిరెడ్డి
హిందూ, వయసు: 50 సం॥,
నివాసం: వడ్డెంగుంట గ్రామం,
బొల్లాపల్లి మండలం, గుంటూరు జిల్లా.

పైన తెలిపిన ఎం.వి.ఓ.పి. 43/2019 నందు 3వ ప్రతివాది అయినటువంటి తుమ్మపూడి పిచ్చిరెడ్డిపై, పై కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టియున్నారు. అయిననూ 3వ ప్రతివాది కోర్టుకు హాజరుపడి యుండలేదు. దరిమిలా పై కేసును 19-08-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు గానీ, నీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 19-08-2924

మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్), నరసరావుపేట

E.A. No. 79/2022 E.P. 287/2015 OS 36/1996

కొప్పురావూరి సత్య శ్రీ హర్ష @ శ్రీ హర్ష వగైరాలు .... పిటీషనర్లు
మరియు
1. కాకరపర్తి రామచంద్రరావు వగైరాలు ... రెస్పాండెంట్లు

టు,
ఆర్2 : రాచమల్లు రాఘవయ్య, తండ్రి : వెంకటేశ్వర్లు, హైస్కూల్ రోడ్డు, చిలకలూరిపేట టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు ఇ.పి.లోని ఇ.ఎ. 79/2022 (క్లెయిమ్ పిటీషన్) లో మీకు పై కోర్టువారి నుండి ఇప్పటికి అనేక పర్యాయములు నోటీసులు జారీ చేయించగా మీరు నోటీసులు తీసుకోని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది. 14-8-2024కి వాయిదా అయివున్నది. కావున వాయిదారోజు పై కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల క్లెయిమ్ పిటీషన్ మీ పరోక్షమందు తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డర్)

ఇట్లు
సిహెచ్.చిన్నపరెడ్డి,
అడ్వకేట్, నరసరావుపేట.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా కొల్లిపర మండలం మున్నంగి గ్రామానికి చెందిన ఆళ్ల శివరామిరెడ్డి సన్నాఫ్ వెంకటప్ప రెడ్డికి చెందిన గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు గ్రామం నందుగల D:No.193 భూమిలో గల ప్లాట్ లలో ప్లాట్ నెంబర్ 179 కి సంబంధించిన దస్తావేజు నెంబర్ 2315/2007 పెదకాకాని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము నందు రిజిస్టర్ కాబడిన సదరు ఒరిజినల్ దస్తావేజులు జిరాక్స్ నిమిత్తం మున్నంగి గ్రామంలో మోటార్ సైకిల్ పై వెళుతుండగా పోయినవి వెతికినచో దొరకలేదు కావున ఎవరికైనా ఒరిజినల్ దస్తావేజులు దొరికినచో దయచేసి ఈ క్రింది అడ్రస్ కు ఫోన్ నెంబరుకుతెలియజేయగలరు

ఆళ్ల శివరామిరెడ్డి
డోర్ నెంబర్:-2-16, మున్నంగి
సెల్ నెంబర్:-6304082350

IN THE COURT OF THE VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 131 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager (Law)&Authorized Officer, **...Plaintiff**
And
Sri.T.Naga Raju, **...Defendant**

To
Sri.T.Naga Raju, S/o. Venkateswara Rao, Aged about 27 years, Occ: Business, R/o.H.No.10-25, Emani Post Duggirala, Emani, Guntur District-522308

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum Rs. 98,530-57ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 09-08-2024.

In case of your failure to attend before the Court on 09-08-2024 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T.Bhagya Raju & Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village,
HYDERABAD-50

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO.4190 OF 2021

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager **...Plaintiff**
And
Sri Padala Ramana, Occ: Teacher, Language Pandit, Grade-II Teacher, Z.P. High School, Malkherla, Vizianagaram-535003 **...Defendant**

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.2,20,538-65Ps. (Rupees Two Lakhs Twenty Thousand five Hundred Thirty eight and Sixty Five Paise only) with subsequent interest @ 2.95% per month compounded monthly and service charges from date of suit till realisation and costs and the same stands posted to 09-08-2024 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)

H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony, Moosarambagh, Hyderabad-500 036
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO.2402 OF 2023

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager **...Plaintiff**
And
Sri Shaik Jani Basha, S/o Mastan Vali Shaik, aged about 40 years, Occ: Business, R/o 26-27- 170/1, O Lane, A. T Agraharam, Guntur-522004, Email ID: intuilul@gmail.com **...Defendant**

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.3,82,821.40Ps. (Rupees Three Lakh Eighty Two Thousand Eight Hundred Twenty One and Forty Paise only) with subsequent interest @ 2.95% per month compounded monthly and service charges from date of suit till realisation and costs and the same stands posted to 30-08-2024 for your appearance in person or through duly appointed Advocate at 10:30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)

H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony, Moosarambagh, Hyderabad-500 036
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT :: HYDERABAD
O.S. No. 4115 of 2023

Between:- Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager (Law) &Authorized Officer, ...Plaintiff
And
Sri.Ratna Syam ...Defendant

To
Sri.Ratna Syam, S/o.Suvarna Raju, Aged about 36 Years, Occ: Business, R/o.D.No.1-378, Sivalayam Road, Venkatapalem, Thullur, Guntur, AP-522503.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 3,09,260-06ps to wards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 22-08-2024.

In case of your failure to attend before the Court on 22-08-2024 at 10-30 A.M.either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T. Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE HONOURABLE COURT OF THE FIRST ADDITIONAL DISTRICT JUDGE cum MACT AT VIZIANAGARAM.
M.O.P. No. 183/2020

BETWEEN:
ఉల్లాకుల శాంతి మరియు ఇతరులు .....పిటిషనర్లు
AND:
మారంరెడ్డి రామిరెడ్డి మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు

<u>Notice to the Respondent No.1:</u>
మారంరెడ్డి రామిరెడ్డి, S/o తిరుపతిరెడ్డి, AP 07 TH 7979 నెంబర్ బస్సు డ్రైవర్, R.T.C. కాలనీ, గాంధీనగర్, గుంటూరు జిల్లా.

<u>Hg. Date:08-08-2024</u>

పైన తెలిపిన కేసులో పిటిషనర్లు మీపై పిటిషన్ దాఖలు చేసి యున్నారు. సదరు కేసులో పై కోర్టు వారి నుండి రెస్పాండెంట్ నెంబర్ 1 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తము శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము పై నెంబర్ కేసు తే 08-08-2024 దిన వాయిదా వున్నదని ఈ పత్రికముఖంగా తెలియపరుస్తూ సదరు తేది అనగా **<u>తే 08-08-2024 దిన ఉదయం గం. 10.30 నిమిషాల</u>**కు మీరు కానీ లేదా మీ తరపున వకీలు గారి ద్వారా కానీ పైకోర్టులో ప్రత్యక్షంగా హాజరు అయి మీ తరపున వాదనలు విన్నవించుకోవలెను. లేని యెడల పైన తెలిపిన కేసులో మీ పరోక్షమున విచారించి తీర్మాణించెదరని శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

//BY THE ORDER OF THE HONOURABLE COURT//

G.YELLA RAO,
Advocate for the petitioners,
Vizianagaram.
Cell: 94911 29188.

టిడ్కో గృహ సముదాయాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

పెండింగ్ పనులను పూర్తి చేస్తాం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని షాదీఖాన, టిడ్కో గృహ సముదాయాలు, పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్ భవనాలను ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ టిడ్కో ఇళ్లిస్తామన్న ఎమ్మెల్యే ఈ ఇళ్లకు సంబంధించిన పూర్తి వివరాలు తనకివ్వాలని అధికారులకు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వై.రామస్వామి, ఎ.నాగేశ్వరరావు, సయ్యద్ పెద కరిముల్లా, రాంబాబు, జాన్‌బాబు, మున్సిపల్ కమిషనర్ కె.షమీ పాల్గొన్నారు.

ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళతో మాట్లాడుతున్న ఎస్పీ

పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించిన ఎస్పీ

ప్రజాశక్తి - దాచేపల్లి

మండల కేంద్రమైన దాచేపల్లిలోని పోలీస్‌స్టేషన్‌ను పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. సిఐ సురేంద్రబాబుకు పలు సూచనలు చేశారు. బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించి సేవలు అందించాలన్నారు.

తహశీల్దార్‌కు విఆర్‌ఎల సత్కారం

ప్రజాశక్తి - పెదకూరపాడు

నూతన తహశీల్దార్ మీసాల డానియల్‌ను మండలంలోని విఆర్‌ఎలు శుక్రవారం కలిసి సత్కరించారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్, మండల అధ్యక్షులు మంటి బాజీ, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసీం, విఆర్‌ఎలు కొండలు, చిట్టిబాబు, వెంకట్రావు, షేక్ జాను, ఆశీర్వాదం, అప్పారావు, సుశీల, అనూష బాల, రామకృష్ణ పాల్గొన్నారు.

జెడ్‌పి పాఠశాలలో ప్రత్యేకాధికారి తనిఖీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం కొత్తపల్లి జెడ్‌పి పాఠశాలను మండల ప్రత్యేకాధికారి కె.సూర్యప్రకాష్‌రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతోపాటు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎంపిడిఒ సిహెచ్ లక్ష్మీకుమారి, ఎంఇఒ-1 హవీలా పాల్గొన్నారు.

జాతీయ జెండాతో ఎంఎంఎం కాలేజీ విద్యార్థుల ర్యాలీ

ర్యాలీలో ఎమ్మెల్యే అరవిందబాబు, విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 148వ జయంతి వేడుకలు ఎంఎంఎం కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి గ్రామ పరిధిలోగల ఎంఎంఎం కళాశాలలో కళాశాల ఛైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య కళాశాల సిబ్బంది పింగళి వెంకయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నరసరావుపేట పట్టణంలో ఎస్ఎస్ఎన్ కళాశాల వద్ద నుండి విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాతో గడియార స్తంభం వరకు ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ జాతీయ జెండాను అందించిన ఆ మహనీయుని సేవలను ప్రతి భారత పౌరుడు గుర్తెరగాలన్నారు. కళాశాల ఛైర్మన్ రామ శేషగిరిరావు మాట్లాడుతూ తమ కళాశాల ఆధ్వర్యంలో భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పింగళి వెంకయ్య జయంతి కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, టిడిపి నాయకులు ఉడత రాఘవ, గుత్తా అంకమ్మచౌదరి, జిలాని మాలిక్, కనుమూరి అనంతలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెదకూరపాడులో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య యువతకు ఆదర్శమని జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం కాకాని వెంకటరమణ అన్నారు. పాఠశాలలో పింగళి వెంకయ్య జయంతిని నిర్వహించి ఘన నివాళులర్పించారు.

షూటింగ్ బాల్ జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ విభాగంలో జిల్లా బాల, బాలికల జట్ల ఎంపికను మండలంలోని గుడిపూడి జెడ్‌పి పాఠశాలలో శుక్రవారం జరిగాయి. పోటీలను హెచ్‌ఎం టి.సోమనాథ్ ప్రారంభించగా జిల్లా వ్యాప్తంగా బాలుర విభాగంలో 60 మంది, బాలికల విభాగంలో 40 మంది హాజరయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 9, 10, 11 తేదీల్లో చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగే రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మువ్వా నరసింహారావు, కోనంకి కిరణ్ కుమార్ తెలిపారు.

బాలుర జట్టు : టి.తిలక్, కె.నరేష్, ఎస్.భార్గవ్, జి.నాగహనుమ, జి.వెంకటేష్, వైఎస్ లికిత్‌రెడ్డి, జె.మధు, బి.గోపిచంద్, వి.ఫణింద్ర, కె.యశ్వంత్, ఎం.సతీష్, కె.తరుణ్ తేజ, స్టాండ్ బైలుగా ఎల్.అరవింద్, వి.యోగి.

బాలికల జట్టు : ఎం.నందిని, ఎస్.మనుషా, పి.సుచిత్ర, టి.భార్గవి, పి.మేఘన, ఎస్.సింధూర, పి.సులోచనరాణి, వి.విజయలక్ష్మి, కె.శ్రీలక్ష్మి, సిహెచ్.ప్రియాంక, సిహెచ్.హారిక, కె.బిందు మాధవి.

16 నెలలు తర్వాత విద్యుత్ ఉత్పత్తి

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని సత్రశాల వద్ద కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జున సాగర్ టైల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి పున: ప్రారంభమైనట్లు ప్రాజెక్టు ఎస్ఇ వెంకటరమణ శుక్రవారం తెలిపారు. గతేడాది మార్చి 31 తర్వాత విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. 16 నెలలుగా వర్షాల్లేని కారణంగా నీటి సరఫరా తగ్గి విద్యుతుత్ ఉత్పత్తి ఆగిపోయిందని, ఎగువన వర్షాలు కారణంగా నాగార్జున సాగర్ నుండి విద్యుత్ ఉత్పత్తి అనంతరం 23,475 క్యూసెక్కులు రిజర్వాయర్‌కు వస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రిజర్వాయర్లో 7.011 టిఎంసిల నీరు ఉందని, ఆరు క్రస్టు గేట్ల ద్వారా 19298 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి అనంతరం టైల్ రేస్ ఛానల్ ద్వారా 8288 క్యూసెక్కులు మొత్తం 27,586 క్యూసెక్కులను దిగువన పులిచింతల ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

తాగునీటి రిజర్వ్యయర్‌ను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

స్థానిక మున్సిపల్ కార్యాలయం పక్కనున్న తాగునీటి రిజర్వ్యయర్‌ను మున్సిపల్ కమిషనర్ డి.వెంకటదాసు శుక్రవారం పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న నీటిమట్టం ద్వారా ఉన్న నీటి నిల్వను అంచనా వేసి ఎన్ని రోజులు వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఇవ్వగలం అనే వివరాలను సేకరించారు. రిజర్వ్యయర్‌కు ప్రధానంగా నీటి వనరులను అందించేది నాగార్జునసాగర్ కుడి కాల్వ నుండి పైపు లైను ద్వారా నీటిని మళ్లించి వాటిని శుద్ధి చేసి పట్టణ ప్రజలకు సరఫరా చేస్తున్నారు. అయితే హైవే రహదారి నిర్మాణ పనుల కోసమని సుమారు నెల క్రితం పైపులైనును పగలగొట్టేందుకు మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్‌కు అనుమతులిచ్చారు. దీంతో నాగార్జునసాగర్ కుడి కాల్వకు నుండి నీటిని విడుదల చేసినా రిజర్వాయర్‌ను నింపలేకపోయారు. ఈ నేపథ్యంలో రిజర్వ్యయిర్ నీటి

మట్టం రోజురోజుకీ తరిగిపోతోంది. పైపులైను నిర్మాణ పనులు పూర్తయితే గాని కుడికాల్వ నుండి నీటిని పెట్టలేరు. గతంలో గత నెల 20వ తేదికి పనులు పూర్తవుతాయని మున్సిపల్ డిఇ మధుసూదన్‌రావు తెలిపారు. అయితే మరో నాలుగు రోజులు పడుతుందని ఆయనంటున్నారు. మున్సిపల్ అధికారుల తీరుపై పట్టణ ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి.

ఫ్లోరోసిస్ బాధితులను గుర్తించేందుకు సర్వే

ప్రజాశక్తి - పెదకూరపాడు

జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ, నివారణ కార్యక్రమంపై మండల పరిధిలోని 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. గుంటూరు జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణ అధికారి డాక్టర్ గిరిధర్ పలు అంశాలపై గ్రామస్థాయిలో పనిచేసే కమ్యూనిటీ హెల్త్ అధికారులు, మరియు మండల స్థాయి సూపర్వైజర్లకు వివరించారు. బోరు నీరు, పోగాకు సంబంధిత వస్తువులు, బ్లాక్ సాల్ట్, బ్లాక్ టీ వంటివి మితిమీరి ఉపయోగిస్తే త్వరగా ఫ్లోరోసిస్ బారిన పడతారన్నారు. పళ్లు గారపట్టడం, ఎముకల పటుత్వం తప్పడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. పాఠశాలలో 3,4, 5 తరగతుల వారికి ఫ్లోరోసిస్ పరీక్షల నిర్వహించాలని చెప్పారు. కమ్యూనిటీ సర్వే కూడా చేయాలన్నారు. క్యాల్షియం, విటమిన్ సి, విటమిన్-ఇ ఎక్కువుండే పదార్థాలు, కూరలు, పండ్లు తినాలని సూచించారు. డాక్టర్ ఆదిత్య, డాక్టర్ మౌనిక, ఇందిరా కుమారి, ఆరోగ్య విస్తరణాధికారి విజయకుమార్, మనోహర్, దిలీప్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పచ్చదనంతోపాటు పరిశుభ్రత పెంచడమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో పరిశుభ్రతతో పాటు పచ్చదనం పెంపొందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పట్టణంలోని 6, 9, 18, 27 వార్డుల్లో శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఫాగింగ్ చేపట్టారు. చీపురుపట్టి రోడ్లూడ్చారు. సైడు కాల్వలు శుభ్రం చేశారు. కాల్వల సమీపంలో పెరిగిన పిచ్చి మొక్కల్ని కట్టర్లతో తొలగించారు. దోమల

కారణంగానే వ్యాధుల వ్యాప్తి తీవ్రమవుతోందని, దోమలు పెరిగే ప్రాంతాలన్నింటినీ ఫాగింగ్, డీ వార్మింగ్ చేసుకోవాలని సూచించారు. ప్రజలలూ ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. చెత్తా చెదారం రోడ్లపై వేయొద్దన్నారు. ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలంటే వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో సాధ్యముతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పారిశుధ్య కార్మికులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఫ్రై డే-డ్రైడే పాటిస్తే డెంగీ, మలేరియా నివారణ

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

ఉండవల్లి సెంటర్లో డ్రైడే ఫ్రైడేని పరిశీలించిన ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సి. హరికిరణ్

మరోసారి ఇంటింటి సర్వే చేయాలని ఆదేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రతి ఇంట్లోనూ ఫ్రై డే-డ్రైడే తప్పనిసరిగా పాటిస్తే డెంగీ, మలేరియా వంటి వ్యాధులు దరి చేరవని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ అన్నారు. తాడేపల్లి పీహెచ్సీ పరిధి, ఉండవల్లి సెంటర్ ప్రాంతంలోని వాటర్ ట్యాంక్ రోడ్, కెయల్ రావు నగర్ లలో డ్రైడే -ఫ్రైడే అమలు తీరును ఆయన శుక్రవారం నాడు పరిశీలించారు. పరిసర ప్రాంతాలు, ఇళ్లను, ఇళ్లల్లో, బయట నీటి నిల్వ ఉన్న ప్రదేశాల్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతనెల 25న ఈ ప్రాంతంలో డెంగీ పాజిటివ్ కేసు వచ్చిందని, తాడేపల్లి పిహెచ్‌సి డాక్టర్లు పరీక్ష చేశాక ఆ వ్యక్తిని మంగళగిరి ఎయిమ్స్ కు రిఫర్ చేశారని, అక్కడి డాక్టర్లు ఇచ్చిన మందులు వాడడంతో ఆ పేషంట్ కోలుకున్నారని, ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నారని చెప్పారు. మెడికల్ ఆఫీసర్లు, ఎఎన్ఎంలు, ఆశాలు డ్రైడే ఫ్రైడే ని పాటిస్తున్నదీ లేనిదీ పర్యవేక్షించాల్సిన బాధ్యత డిఎంహెచ్వోదేనని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి మెడికల్ ఆఫీసర్, ఎఎన్ఎంలకు షోకాజ్ నోటీసులివ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయ లక్ష్మిని ఆదేశించారు. 15 రోజుల్లోగా పరిస్థితుల్ని చక్కదిద్దాలన్నారు. డెంగీ పాజిటవ్ కేసు వచ్చిన వెంటనే వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమై తక్షణ చర్యల్ని చేపట్టిందన్నారు. పీహెచ్సీలు, సబ్ సెంటర్లకొచ్చిన వారిని కూడా టెస్ట్ చేస్తారన్నారు. ఈ ప్రాంతంలో డెంగీ పాజిటివ్ రావడంతో చుట్టు పక్కల ఇళ్లను సర్వే చేయాలని ఆదేశించామనీ, తద్వారా మిగతా ఇళ్లల్లో దోమల లార్వాలు పెరగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. పాతకాలంనాటి ఫ్రిజ్‌ల కింద నీరు నిల్వ ఉండడం గమనించానన్నారు.

కొన్ని రోజుల పాటు ఇళ్లు వదిలి వేరే ప్రాంతాలకు వెళ్లిన వారు తిరిగి ఇంటికొచ్చాక నీటి నిల్వల్ని వెంటనే తొలగించి ఆ ప్రదేశం పొడిగా ఉంచుకోవాలన్నారు. లేని పక్షంలో నిల్వ నీటిలో దోమల లార్వాలు పెరిగి వ్యాధులు వ్యాపించే ప్రమాదమేర్పడుతుందని పేర్కొన్నారు. రోజువారీ శానిటేషన్ తో పాటు మునిసిపల్, పంచాయతీరాజ్ విభాగాలు కూడా వైద్య ఆరోగ్య శాఖతో కలిసి పనిచేస్తే చాలా వరకు వ్యాధులు ప్రబలకుండా అరికట్టవచ్చున్నారు. ఈ ప్రాంతాల్లో మరోసారి ఇంటింటి సర్వే చేయాలని ఆదేశించామన్నారు. టెస్ట్‌ల సంఖ్యను కూడా పెంచామన్నారు. పాజిటివ్ కేసులు వచ్చిన వెంటనే సర్వైలెన్స్‌ను చేపడతామనీ, తద్వారా కేసుల పెరగకుండా జాగ్రత్తలు తీసుకునే అవకాశముంటుందని కమిషనర్ చెప్పారు. డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రమణ్యేశ్వరి, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి , మంగళగిరి తాడేపల్లి మునిసిపల్ కమిషనర్ అలీంబాషా, జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయన్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఎఎన్ఎంలపై అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఇటీవల ఒక ఎంపిడిఒ ఏఎన్ఎంలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఏపీ ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శెట్టిపల్లి సతీష్ కుమార్ కోరారు. ఈమేరకు అసోసియేషన్ నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఏఎన్ఎంలు 72 యాప్‌లతో పాటు వివిధ సేవలు అందిస్తున్నారని, వారిని తులనాడటం మంచిది కాదు అని, గతంలో మెడికల్ అండ్ హెల్త్ కమిషనర్ ఏఎన్ఎంలకు ఇతర డ్యూటీలు వేయవద్దని ఇచ్చిన ఉత్తర్వులు ఉన్నప్పటికీ, పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి కూడా ఏఎన్ఎంల సేవలను వినియోగిస్తున్నారని అన్నారు. ఉదయం 5 గంటలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరవ్వటం ఇబ్బందికరం అని ఏఎన్ఎంలు తెలియజేసిన సందర్భంలో, వారి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం చేయడం సరికాదని అన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి స్పందిస్తూ ఇకపై ఇటువంటి వ్యాఖ్యలు ఉండవని అధికారులకు తగు సూచనలు ఇస్తానని తెలిపారు. ఒక్క పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి మాత్రమే ఏఎన్ఎంల సేవలను వినియోగించుకోవటానికి పర్మిషన్ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వెంకటరెడ్డి, నగర అధ్యక్షులు ఎస్‌పిఎస్ సూరి, కోశాధికారి విజయబాబు, ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, పత్తిపాడు తాలూకా అధ్యక్షులు సిహెచ్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిర్ణయించిన ధరకు విక్రయించకుంటే చర్యలు

మున్నంగి ఇసుక స్టాక్ పాయింట్‌ను పరిశీలించిన సబ్‌కలెక్టర్

ప్రజాశక్తి - కొల్లిపర

ఇసుక స్టాక్ పాయింట్ వద్ద అధికారులు అవకతవకలకు పాల్పడకుండా ప్రభుత్వము నిర్వహించిన ధరలకు మాత్రమే అమ్మకాలు జరపాలని లేనిచో చర్యలు తప్పవని తెనాలి సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్ అన్నారు. అవినీతి జరుగుతుందన్న ఫిర్యాదుతో శుక్రవారం మండలంలోని మున్నంగి ఇసుక స్టాక్ పాయింటును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాటాడుతూ స్టాక్ పాయింట్ వద్ద లారీల యజమానుల వద్ద కానీ ట్రాక్టర్లు యజమానుల వద్ద కానీ అదనపు వసూలు చేయరాదన్నారు. స్టాక్ పాయింట్ వద్ద బయట వ్యక్తులు ప్రమేయం లేకుండా అధికారులే స్వయంగా వరుస వారీగా టోకెన్లు అందించాలని, ఇసుక లోడింగ్ చేయాలని సూచించారు. స్టాక్ పాయింట్ వద్ద బయట వ్యక్తులు లోడింగ్ కి అధిక వసూలు చేస్తున్నారని అభియోగంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎటువంటి అవకతవకలు జరగకుండా అధికారులు నిత్యము పర్యవేక్షించాలని సూచించారు అనంతరం రికార్డులను వేబిల్లులను ఆయన పరిశీలించారు.

క్లోజర్లు, లోన్లు వెంటనే పరిష్కరించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా పాలసీ కాలం పూర్తి అయిన వెంటనే వారి వివిధ అవసరాల కోసం చేసుకున్న లోన్ల దరఖాస్తులు వెంటనే పరిష్కరించి, చెల్లింపులు జరపాలని యుటిఎఫ్ జిల్లా అధ్య, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్ కోరారు.

జెడికి వినపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఈ మేరకు శుక్రవారం అన్ని సంఘాలతో జెడీ దౌలూరి అశోక్ ఏర్పాటు చేసిన సమావేశంలో యుటిఎఫ్ నాయకులు పాల్గొని, అనంతరం మెమోరాండ్రం అందజేశారు. రికా ర్డులు లభ్యం కాని పూర్వపు సమస్యలు ఎంఇఒ ధృవీకరణతో పరిష్కారం చేయాలని కోరారు. వయోపరిమితి దాటి ప్రీమియం పెంచుకోవటానికి సివిల్ అసిస్టెంట్ సర్జన్ సర్టిఫికెట్‌కు అనుమతి ఇవ్వాలని కోరారు. బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల, పల్నాడు జిల్లాలో బీమా కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు.

అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో నీరు నిలవకుండా చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు : ఔట్‌ఫాల్ డ్రైన్లలో మురుగునీరు నిల్వకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సిల్ట్ ఉంటే సదరు కాంట్రక్టర్రే తీయించేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ (ఎఫ్ఏసి) ఎస్.హరికష్ణ ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో కలిసి లక్ష్మీపురం, జిటి రోడ్, సంపతనగర్, నల్లచెరువు ప్రాంతాల్లో నగరానికి ప్రధాన ఔట్‌ఫాల్ డ్రైన్ అయిన పీకలవాగుని పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన ఔట్‌ఫాల్ డ్రైన్లలో వ్యర్థాలు నిల్వ ఉండకపోతే వర్షపు నీరు ఆగకుండా వెళుందని, కావున డ్రైన్ శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఎక్కడైనా పూడిక ఉంటే వెంటనే పూడికతీత పనులు చేపట్టిన కాంట్రాక్టర్రే తొలగించేలా చర్యలు తీసుకోవా లని, పూడికను వెంటనే తరలించాలన్నారు. ఔట్‌ఫాల్ డ్రైన్లలోకి వచ్చే చిన్న డ్రైన్లకు ఇనుప జాలీలు ఏర్పాటు చేస్తే చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు రాకుండా అడ్డుకోవచ్చన్నారు.

కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలి

సంతకాలు సేకరించిన కౌలు రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి -చేబ్రోలు : భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులివ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని శలపాడులో శుక్రవారం రైతులకు పంట రుణాలు, అన్నదాత సుఖీభవ అందించాలని సంతకాలు సేకరించారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి సేకరించిన సంతకాలను పంపిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు రావాలంటే ప్రస్తుతం ఉన్న సిసిఆర్‌సి చట్టాన్ని రద్దుచేసి భూ యజమాని అంగీకారంతో సంబంధం లేకుండా కౌలు రైతులను నేరుగా గ్రామ సభల ద్వారా ప్రభుత్వమే గుర్తించాలని కోరారు. అలా చేయకపోతే కౌలు రైతులకు గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయమే జరుగుతుందని అన్నారు. కౌలు గుర్తింపు కార్డులు పొందినప్పటికీ బ్యాంకు అధికారులు వీరికి పంట రుణాలు ఇవ్వడానికి అనేక కొర్రీలు పెడుతున్నారని, మరికొన్నిచోట్ల రైతు భరోసా కేంద్రం అధికారులే మోకాళ్ళడ్డుతున్నారని విమర్శించారు. ఈ సమస్యను

శలపాడులో సంతకాల సేకరణలో బైరగాని శ్రీనివాసరావు తదితరులు

ప్రభుత్వమే పరిష్కరించాలని కౌలు రైతులందరికీ పంట రుణాలు తీసుకునేలా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ ఖరీఫ్ సాగుకు పెట్టుబడి సాయం అందిచాలన్నారు. సమస్యలు పరిష్కారానికి త్వరలో కౌలు రైతు సంఘం కార్యాచరణ ప్రకటిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు వాకా ఏడు కొండలు, బద్దులూరి నరసింహారావు, వాకా శివయ్య పాల్గొన్నారు.

తెనాలి నూతన డిఎస్‌పిగా జగన్నాధరావు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

గంజాయి రహిత తెనాలిగా తీర్చిదిద్దాడమే తమ లక్ష్యమని తెనాలి నూతన డిఎస్పీ బి జనార్ధన రావు అన్నారు. ఎన్నికల అనంతరం పోలీసుశాఖ నిర్వహించిన సాధారణ బదిలీల్లో భాగంగా శుక్రవారం తెనాలిలో డిఎస్‌పి జగన్నాధరావు తన బాధ్యతలు స్వీకరించారు. తెనాలి త్రీ టౌన్ సిఐ రమేష్ బాబు, ఎస్‌ఐ ప్రకాశరావు, సిబ్బంది డిఎస్పి జనార్ధనరావును మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఇప్పటి వరకూ ఇక్కడ విధులు నిర్వర్తించిన రమేష్ బాబు డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అనంతరం జగన్నాథరావు మాట్లాడుతూ తెనాలిలో మంత్రి నాదెండ్ల మనోహర్ అదేశానుసారంగా గంజాయిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. గంజాయి విక్రయించడం, సేవించడం చట్టరీత్యా నేరమన్నారు. మహిళలపై దురుసుగా ప్రవర్తించి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినవారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. తెనాలి డివిజన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.

జడ్పీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

సన్నబియ్యంతో అన్నం పెట్టండి

జడ్‌పి పాఠశాలలో పరిశీలించిన ఎస్‌ఎఫ్‌ఐ బృందం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

విద్యార్థులకు అందిస్తున్న మద్యాహ్నభోజనం తయారీకి ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పెదనందిపాడు జడ్‌పి పాఠశాలలో సర్వే నిర్వహించి అనంతరం మద్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు భాగ్యరాజు, అభి మాట్లాడారు. పాఠశాలలో ఎంతోమంది పేద విద్యార్థులు మిడ్డేమీల్‌పై ఆధారపడి చదువుకుంటున్నారన్నారు. వారికి రేషన్ బియ్యంతో అందిస్తున్న ఆన్నం చిమిడిపోయి తినడానికి ఇబ్బందిగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి విద్యార్థులకు మద్యాహ్నభోజనం తయారీకి సన్నబియ్యం అందజేయాలన్నారు. మంత్రి నారా లోకేష్ దృష్టికి విషయాన్ని తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో అభిలాష్. నాగరాజు. భాష్యం తదితరులు పాల్గొన్నారు.

డీలర్ల సంఘం ప్రెసిడెంట్‌గా బ్రహ్మనందరావు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి మండల చౌక ధరల డిపోల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా పెనుమాక గ్రామానికి చెందిన దార్ల బ్రహ్మనందరావు ఎన్నికయ్యారు. వరుసగా ఐదో సారి ఎన్నికై బ్రహ్మనందరావు హ్యాట్రిక్ సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్ల సంక్షేమానికి కృషి కొనసాగిస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీలర్ల సంఘం ప్రెసిడెంట్ డివి లీలా మాధవరావు, తాడేపల్లి మండల డీలర్లు పాల్గొన్నారు.

స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలపై అవగాహన

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలపై మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు ఎంఇఒ టి.సత్యనారాయణ శుక్రవారం అవగాహన కల్పించారు. పాఠశాలల కమిటీల వివరాలను 8వ తేదీ సాయంత్రం లోపు తెలపాలన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల వివరాలను సమగ్రంగా ఉంచాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం ఇకమీదట 'ప్రధానమంత్రి పోషణ్ - డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా' బోర్డు మార్చాలని చెప్పారు.

ఎంఆర్‌పిఎస్ శ్రేణుల సంబరాలు

ప్రజాశక్తి - మాచర్ల

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. నాయకులు రూబేన్ మాట్లాడుతూ తమకు దశాబ్ధాలుగా జరుగుతున్న ఆన్యాయాన్ని సరి చేసుకోనేందుకు 3 దశాబ్దాల పోరాటం చేయాల్సి వచ్చిందన్నారు. ఈ పోరాటానికి మద్దతు తెలిపిన బిజెపి, టిడిపి, ప్రజా సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఎస్సీ రిజర్వేషన్‌కు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ పల్నాడు జిల్లా కోశాధికారి కంచర్ల జాన్‌బాబు మాదిగ ఆధ్వర్యంలో స్థానిక ఆనందపేటలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు వి.జీవన్ మాదిగ, ఎన్.పేతురు మాదిగ, బి.ఖాసిం మాదిగ పాల్గొన్నారు.

పుస్తకాలతో విద్యార్థులు

విద్యార్థులకు జనసేన వితరణ

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండలంలోని మాచాయపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బెల్లంకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట రమాదేవి, గ్రామ అధ్యక్షులు బైసు వెంకట్రావు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లను సమకూర్చారు. వీటిని శుక్రవారం హెచ్‌ఎం ఎస్కే రహిమున్నీసా ఆధ్వర్యంలో జనసేన నియోజకవర్గం ప్రోగ్రెస్ కమిటీ మెంబర్ శాఖమూరి శ్రీను, సదా సాంబశివరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు గుడిసె కొండయ్య అందజేశారు. కె.చెన్నయ్య, చెన్నకేశవ, బాజీ, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, రంగారావు, భూపాల్‌రావు, కోటేశ్వరరావు, రామాంజి పాల్గొన్నారు.

ఆకతాయిల ఫొటోలు మాకు పంపండి.. ఆట కట్టిస్తాం..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహిళా కళాశాలలు వద్ద ఆకతాయిల వేధింపులు అరికట్టేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపట్టామని, దీనిలో భాగంగా మహిళా కళాశాలల వద్ద పోలీసు సిబ్బందిచే బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఒన్‌టౌన్ సిఐ ఎం.వి చరణ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేటలో అధిక మహిళా కళాశాలలు ఉన్న నేపథ్యంలో ఆకతాయిల వేధింపులు అరికట్టే చర్యలలో భాగంగా ఆయా కళాశాలల బస్సు డ్రైవర్‌లతో సిఐ మాట్లాడారు. కళాశాల వదిలిన అనంతరం కొందరు ఆకతాయిలు ద్విచక్ర వాహనాలపై వేగంగా రావడం వాహన శబ్దం ఎక్కువ వచ్చేలా సైలెన్సర్‌తో భయానక వాతావరణం సృష్టిస్తున్నట్లు, ద్విచక్ర వాహనాలపై బస్సుల అనుసరిస్తున్నారని ఆయా కళాశాలల బస్సు డ్రైవర్లు సిఐ దృష్టికి తీసుకువచ్చారు. సిఐ మాట్లాడుతూ కళాశాల వద్ద ఆకతాయిలు ద్విచక్ర వాహనాలపై విన్యాసాలు చేయడం, ఎదుటి వారు భయపడేలా వాహనం నడపడం వంటివి మానుకోవాలని హెచ్చరించారు. విద్యార్థినులు లేదా బస్సు డ్రైవర్లు అటువంటి ఆకతాయిల ఫొటోలను ద్విచక్ర వాహనంతో ఫోన్ ద్వారా ఫొటో తీసి సందేశాన్ని తమ దృష్టికి తెస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ర్యాగింగ్ చట్ట విరుద్ధమని ప్రతి విద్యార్థి సీనియర్ జూనియర్ అనే భేదం లేకుండా క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.

కళాశాల బస్సు డ్రైవర్‌లతో మాట్లాడుతున్న సిఐ ఎం.వి చరణ్

ఎమ్మెల్యేను కలిసిన సిఐ చరణ్

నరసరావుపేట ఒన్‌టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన ఎం.వి.చరణ్ శుక్రవారం గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అరవిందబాబును కలిశారు. శాంతి భద్రల పరిరక్షణ విషయంలో ఎవరి ఒత్తిళ్లకూ తలొగ్గాల్సిన పని లేదని ఎమ్మెల్యే చెప్పారు. మహిళా రక్షణ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. కొంత కాలంగా పట్టణంలో గంజాయి బ్యాచ్ పేట్రేగుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలన్నారు.

పైడేను డ్రైడేగా ప్రజలు పాటించాలి : డిఎల్‌డిఒ

ప్రజాశక్తి - మాచర్ల

ప్రజలందరు ప్రతి ఫ్రైడేను డ్రైడేగా పాటిస్తే దోమలు, క్రిమికీటకాలు నశిస్తాయని డిఎల్‌డిఒ గబ్రూనాయక్, ఎంపిడిఒ సరోజినీదేవి అన్నారు. విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ఎఇ బాబునాయక్‌తో కలిసి మండల పరిధిలోని పశు వేములలో వారు శుక్రవారం పర్యటించారు. నీటి నిల్వ ఎక్కువ రోజులు ఉండటం వలన సూక్ష్మ క్రిములు, దోమలు వ్యాపించి రోగాలు వస్తాయన్నారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఇళ్లల్లోని ట్యాంక్‌లను ప్రతి శుక్రవారం శుభ్రం చేసుకోవాలన్నారు. డ్రైనేజి వ్యవస్థను పరిశీలించి పంచాయతీ కార్యదర్శి పి.బాబులాల్‌కు పలు సూచనలు చేశారు. ఎంపిపి స్కూల్‌ను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించి తల్లిపాల ప్రాధాన్యంపై గర్భిణులకు, బాలింతలకు వివరించారు. గ్రామంలోని సచివాలయాన్ని సందర్శించి ఒడిఎఫ్ సర్వేను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

విధుల్లోకి నూతన సిఐ, తహశీల్దార్

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేట రూరల్ సిఐగా బి.సుబ్బనాయుడు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో నాదెండ్ల, చిలకలూరిపేటకు ఎస్‌ఐగా పని చేశారు. ఇదిలా ఉండగా నూతన తహశీల్దార్‌గా షేక్ మహమ్మద్ హుస్సేన్ బాధ్యతలు చేపట్టారు. స్థానికుడే అయిన ఈయన గతంలో మాచర్లలో పనిచేస్తూ ఎన్నికల సందర్భంగా ప్రకాశం జిల్లా పొదిలికి బదిలీ అయ్యారు. అక్కడి నుండి చిలకలూరిపేటకు వచ్చారు. సిఐ, తహశీల్దార్ ఇద్దరూ వేర్వేరుగా స్థానిక ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావును కలిశారు.

కర్లకుంటలో 187 పశువులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం కర్లకుంటలో పశు సంవర్థక శాఖ, పశుగణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరం శుక్రవారం నిర్వహించారు. మొత్తం 183 గేదేలకు, దూడలకు వైద్య పరీక్షలు నిర్వహించగా వాటిలో 127 పశువులకు గర్భకోశ చికిత్సలు, 24 గేదేలకు చూడి పరీక్షలు, 24 దూడలకు నట్టల మందులు, 4 గేదెలకు ఇన్సూరెన్స్, 4 గేదెలకు మందకోడి ఆపరేషన్లు చేసి ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు. జిల్లా పశు సంవర్థక శాఖాధికారి డాక్టర్ కాంతారావు మాట్లాడుతూ పశు పెంపకందారులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. పశువులకు దూడల జన్మించేందుకు ఎస్‌ఎస్‌ఎస్ వీర్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశు సంవర్థక శాఖ డివిజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నరసింహులు, పశు వైద్యులు డాక్టర్ సాయి మహేష్‌రెడ్డి, కరుణాకరరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వంశీ, శ్రీకాంత్, గణేష్, బాల, పశు వైద్య సహాయకులు డి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బెల్లంకొండ తహశీల్దార్‌గా ఆసరాపున్నీసా బేగం

ప్రజాశక్తి - బెల్లంకొండ

నూతన తహశీల్దారుగా ఎమ్‌డి ఆసరాపున్నీసా బేగం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో యడ్లపాడు తహశీల్దార్‌గా పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. కార్యాలయ సిబ్బంది, విఆర్‌ఓలు, విఆర్‌ఎలు నూతన తహశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.

పత్తిలో పచ్చదోమ ఉధృతి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మండలంలోని కావూరులోని పత్తి పొలాలను మండల వ్యవసాయాధికారి టి.శ్రీలత శుక్రవారం పరిశీలించారు. పైరు ప్రస్తుతం 25-30 రోజుల దశలో ఉందని, పచ్చదోమ ఎక్కువగా ఆశించిదని చెప్పారు. ఎండలు సమయంలో దోమ ఆకు అడుగు భాగానికి చేరి రసాన్ని పీల్చి పైరును దెబ్బతీస్తుందని, నివారించకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. నివారణకు మోనో క్రోటాపాస్, లేదా ఇమిడాక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు. దీంతోపాటు 1:20 నిష్పత్తిలో కలిపిన ఇమిడా క్లోఫ్రైడ్ ద్రావణాన్ని విత్తిన 20, 40, 60 రోజుల దశలో ప్రతి మొక్క కాండానికి మధ్యలో రెండు అంగుళాల మీద బ్రష్ తో పూయాలని సూచించారు. అవసరాన్ని బట్టి ఒక ఎకరానికి 100 మిల్లీ లీటర్ల మోనోక్రోటోఫాస్ లేదా 60 మిల్లీ లీటర్ల ఇమిడక్లోప్రిడ్ లేదా 40 గ్రాముల ఎసిటామి ఫ్రైడ్ లేదా థయోమెథాక్సంను మొక్క పూర్తిగా తడిచేలా పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎఇఒ జిపి.శ్రీనివాసరావు, స్థానిక సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతం చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతం చేయాలని రైతులకు డిపిఎం కె.అమలకుమారి సూచించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమీక్ష సమావేశం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని అంజిరెడ్డి మీటింగ్ హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. అమలకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలోని 28 మండలాల్లో 52319.60 ఎకరాల్లో సాగు లక్ష్యంగా నిర్ణయించామని, ఇప్పటి వరకు 30 రకాల పచ్చిరొట్ట విత్తనాలతో 37940 రైతులు 41824.21 ఎకరాల్లో భూమి సారవంతం కోసం 30 రకాల విత్తనాలతో చల్లించామని వివరించారు. ఈ విధానం వల్ల భూమిలో కర్బన శాతం పెరుగుతుందని, భూమి నీటిని నిలుపుకునే శక్తి పెరుగుతుందని చెప్పారు. దీనివల్ల సాగు చేయబోయే ప్రధాన పంటకు చీడపీడల ఉధృతి తగ్గుతుందన్నారు. ఈ ఏడాది జిల్లాలో 508 కాంటాక్ట్ బ్లాకులు 1326 (నిరంతరం ఆదాయం) మోడల్స్, 26604 కిచెన్ గార్డెన్స్ (365 రోజులు) వేస్తామన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో అంతర పంటలు వేయడం ద్వారా ప్రధాన పంటకు తెగుళ్లు, పురుగుల బెడద తగ్గుతుందని సూచించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించడం ద్వారా రైతులకు నిరంతరం ఆదాయం లభిస్తుందని, ఈ పంటలకు పిజిఎస్ సర్టిఫికేషన్ లభిస్తుందని, మార్కెట్ విలువ కంటే 15 శాతం ఎక్కువ ధర దక్కుతుందని చెప్పారు. రైతులకు పెట్టుబడి ఖర్చు, అప్పుల బాధ తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ డిపిఎం ప్రేమ్‌రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ పనులకు రంగులద్దిన కెఎల్‌యు విద్యార్థులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

గ్రామీణ ప్రాంతాలలో రైతులు వేస్తున్న పంటలపై, తీసుకునే జాగ్రత్తలపై శుక్రవారం ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటం గ్రామంలో కేఎల్ యు వ్యవసాయ కళాశాల విద్యార్థినీలు అవగాహన, టెక్నిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు రైతులు వద్దకు వెళ్లి, రైతులు ఏ విధంగా సేద్యం చేస్తున్నారు? ఏమేమి పంటలు వేస్తున్నారో వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం గ్రామానికి సంబంధించిన వ్యవసాయ భూమి, పంటలు, నీటి వసతి, గ్రామ స్వరూప చిత్రపటాన్ని , పలు వ్యవసాయ పంటల చిత్రపటాలను రంగులతో అందంగా తీర్చిదిద్దారు. గ్రామంలోని రామాలయం వద్ద ప్రధాన రహదారిపై వ్యవసాయ కళాశాల విద్యార్థులు వేసిన వ్యవసాయ పంటల చిత్రాలు రైతులను బాగా ఆకర్షించి, ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కేఎల్ వ్యవసాయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రత్న ప్రసాద్, హెచ్ ఓ డి డాక్టర్ బాలకృష్ణన్, డాక్టర్ అవినాష్, డాక్టర్ ఉదయ భాస్కర్, డాక్టర్ హిమవర్ష, డాక్టర్ సునీత, విద్యార్థినిలు ఎస్.వి అశ్విని, బి శ్రావ్య, ఏ. రమ్య అంజలి, సిరివల్లి, నిర్మల, ఎస్ కే ఫర్వీన్, చందన, దివ్యశ్రీ అను హ్యా, పద్మశ్రీ, మనిషా, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - పొన్నూరు

వర్షాకాలం సీజన్లో సీజన్ అంటూ వ్యాధులు సోకకుండా ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశు భ్రంగా ఉంచుకుని వాటి బారి నుండి రక్షించుకోవాలని గుంటూరు జిల్లా ఎన్సి డిసిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ బాబు కోరారు. శుక్రవారం పొన్నూరు పట్టణం జయభారత్ రెడ్డి నగర్ పరిధిలోని వార్డుల్లో ఆయన స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు వాసులను ఉద్దేశించి మాట్లాడారు. నీటిని కాచి చల్లార్చిన తరువాత తాగాలని, పరిశుభ్రమైన వేడి వస్తువులను భుజించాలని కోరారు. ప్రతి ఒక్కరూ వ్యాధి నిరోధక శక్తిని పెంచుకొని అంటూ వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇంటి పరిసరాల్లో ఉన్న నీటితో నిండిన ఖాళీ డబ్బాలు, పాత వస్తువులు వెంటనే అక్కడి నుంచి తీసివేయాలని కోరారు. జ్వరం, విరోచనాలు, తలనొప్పి ఒంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించి తగిన వైద్య చికిత్సలు, పరీక్షలు చేయించు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన స్థానిక జయ భారత రెడ్డి నగర్, సాంబశివ నగర్ కర్నూల్ హెల్త్ సెంటర్ లోని రికార్డును తనిఖీ చేశారు. ఈ సీజన్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వై జాగ్రత్తగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మీరు హుస్సేన్, డాక్టర్ గ్రీష్మ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక చినరావూరుతోట, పోతురాజు కాలనీ పరిధిలో మలేరియా విభాగం ,మున్సిపల్ సిబ్బంది, సచివాలయ ఆరోగ్య సిబ్బంది, శానిటరీ సెక్రటరీస్ సంయుక్తంగా ఫ్రైడే డ్రై

డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ దోమలు గ్రుడ్లు పెట్టుటకు అవకాశమున్న నీటి నిల్వలను తొలగింపు జేశారు. సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ నీటి నిల్వలు వలన దోమలు పెరిగి, మలేరియా, డెంగ్యూ ,చికెన్ గునియా, బోధకాలు ,మెదడువాపు వ్యాధి, జికా వైరస్ వంటివి సోక టానికి కారణమన్నారు. ప్రజలు వ్యక్తిగత, శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ సబ్ యూనిట్ అధికారి ఎస్ ఉమాకాంత్, కౌన్సిలర్ దివి అనిత సత్యనారాయణ, ఆరోగ్య సిబ్బంది బాలచంద్రమౌళి, డి శ్రీని వాసరావు, బి మల్లేశ్వరరావు, షేక్ రషీద్, షేక్ నవీద్, రమా దేవి, మాధవి, ఎస్ రమణ, జి మెర్సీ సుహాసిని పాల్గొన్నారు.

ఆవులను రోడ్ల మీదకు రానివ్వొద్దు : కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లపై ఆవుల సంచారం అధికంగా ఉందని, ఇకపై రోడ్ల మీదకు వస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్ కమిషనర్ ఆలిం భాష శుక్రవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. ఆవులు రోడ్ల మీదకు రావడం వలన వాహనదారులకు, పాదాచార్లకు ఇబ్బందులుగా ఉన్నాయని ప్రమాదాలు జరుగుతున్నాయని వివ రించారు. అనేక పర్యాయములు ఆవుల యజమానులకు సమా వేశాలు జరిపి తెలియజేసినప్పటికీ వారిలో మార్పు రావడం లేదని అన్నారు. గోశాలకు తరలిస్తామని అన్నారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రసాయనిక స్ప్రేతో గుర్రపు డెక్క తొలగింపు

ప్రజాశక్తి - దుగ్గిరాల

డెల్టా ప్రధాన కాలువ బకింగ్ హామ్ కెనాల్ కు ఇరువైపులా తాడేపల్లి నుండి దుగ్గిరాల వరకు గుర్రపు డెక్క, తూటు కాడ అధికంగా ఉన్న చోట నివారణకు శుక్రవారం స్ప్రే చేశారు. ప్రస్తుతం సాగునీరు అందిస్తున్నందున స్ప్రే చేశారని, చెరువు లకు తాగునీరు అందించేటప్పుడు ఈ రసాయనాలు వాడరని వనిత తెలిపారు. ఈ రసాయనాలకు ఆ మొక్కలు చనిపోకపోతే నీరు తగ్గిన వెంటనే కూలీల ద్వారా తొలగిస్తామని తెలిపారు. నదికి వరదలు రావడంతో పాటు డెల్టా చివరి భూములకు రైతులు నీరు కావాలని అడగడంతో కాలువకు ఎక్కువ నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం డెల్టా ప్రధాన కాలువకు దాదాపు 6,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

నూతన శాఖ ఏర్పాటు

ప్రజాశక్తి-తాడేపల్లి

పెనుమాక జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం నోబిల్ టీచర్స్ అసోసియేషన్ తాడేపల్లి మండల నూతన శాఖ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి బి.హైమారావు హాజరయ్యారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం చిత్తశుద్ధితో పని చేస్తామని హామీనిచ్చారు. మండల గౌరవాధ్యక్షులుగా వి.కోటేశ్వరరావు, అధ్యక్ష కార్యదర్శులుగా కె.శ్యామ్‌కుమార్, పి.సాంబశివరావు, సహాయ కార్యదర్శి కె.రాంబాబు ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె కలీల్, ఎన్‌వి జగదీష్ ప్రకటించారు.

ఇళ్ల స్థలాల సమస్యలపై రేపు సదస్సు

ప్రజాశక్తి తెనాలి : నియోజకవర్గంలో నివేశన స్థలాల కేటా యింపు, పట్టాల మంజూరు 4న అవగాహన సదస్సు నిర్వహిం చనున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కార్యాలయం ఓఎస్డీ ఎన్ యేసు రత్నం శుక్రవారం తెలిపారు. సదస్సు పెదరావూరు లేఔట్లో ఉదయం 9.30, మధ్యాహ్నం 3గంటలకు సిరిపురం , సాయంత్రం 5 గంటలకు కొల్లి పర మండలం దావులూరు లేఔట్ లో జరుగుతుందని, లబ్ది దారులు, సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు పాల్గొనాల్సిందిగా కోరారు.

జగన్ ఇంటి వద్ద కార్యకర్తల అలజడి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి మాజీ సిఎం జగన్ ఇంటి వద్ద శుక్రవారం కార్యకర్తల అలజడి నెలకొంది. తమ సమస్యలు వింటారని, ఆర్థిక సాయం అందిస్తారని సోషల్ మీడియాతో పెద్దఎత్తున ప్రచారం జరగడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. జగన్‌ను కలవడానికి సెక్యూరిటీ అనుమతించకపోవడంతో కార్యకర్తలకు, అక్కడ ఉన్న సెక్యూరిటీ వారికి వాగ్వివాదం జరిగింది. ఈ క్రమంలోనే ఓ కార్యకర్త చేతిలో ఉన్న సెల్‌ఫోన్‌ను సెక్యూరిటీ సిబ్బంది లాక్కునిపక్కన పడేశారు. దీంతో కార్యకర్తలు మరింత రెచ్చిపోయి జగన్‌ను కలవాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. సెక్యూరిటీ అనుమతించ కపోవడంతో కార్యకర్తలు, ప్రజలు నిరాశతో వెనుదిరిగి వెళ్లిపోయారు.

జగన్‌ను కలిసిన ప్రకాష్

ప్రజాశక్తి-తాడేపల్లి

మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని శుక్రవారం తాడేపల్లి పట్టణ ఎస్‌సి సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలో నెలకొన్న సమస్యలతో పాటు ఇటీవల ఎన్నికలు జరిగిన విధానంపై కూడా జగన్ దృష్టికి తీసుకెళ్లారు.

వ్యక్తిత్వవికాసంపై యూనివర్సల్‌లో అవగాహన

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల నరసరావుపేట రోడ్డులోని యూనివర్సల్ ఇంజనీరింగ్ కళా శాలలో శుక్రవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడి కొండూరు ఎస్‌హెచ్ఓడి జయకుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం వలన సముచిత స్థానాలు దరిచేరతాయని అన్నారు. దురలవాట్లకు దూరంగా ఉండాలని, ఇతరులకు ఆదర్శవంతంగా ఎదగాలని ఆకాం క్షించారు. కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ ఫాదర్ పి బాలస్వామి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం దిశగా ఇష్టంతో కష్టపడి చదవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ కేశవరెడ్డి, ఎస్ఐ చల్లా వాసు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్ రమేష్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి మర్రెడ్డి, పలువురు అధ్యాపక తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జయ కుమార్

15న పొన్నూరులో అన్నా క్యాంటిన్ ప్రారంభం

రూ. 9.20 లక్షలతో మరమ్మతులు

ప్రజాశక్తి - పొన్నూరు

రాష్ట్రవ్యాప్తంగా 2014 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అతి తక్కువ ధరతో నిరుపేదల ఆకలిని తీర్చటానికి ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు 2019 అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్కార్ మూత వేసింది. 2024లో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలో రాగానే అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించడానికి చర్యలు తీసుకున్నారు. పొన్నూరు పురపాలక సంఘంలో గత ఐదు సంవత్సరాలుగా మూసివేసిన అన్న క్యాంటీన్ ను పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు స్థానిక మున్సిపల్ కమిషనర్ సిఎంఈ నయీమ్ అహ్మద్ రూ 9.20లక్షలతో మరమ్మత్తులు చేయడంతో పాటు అన్న క్యాంటీన్ కు రంగులద్ది శోభాయ మానంగా అలంకరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఐదు రూపాయల ధరకే అందించే వారని, పెరిగిన వస్తువుల ధరలను దష్టిలో పెట్టుకొని ఐదు రూపాయల నుండి పది రూపాయల వరకు పెంచే అవకాశాలు ఉన్నాయని తెలియ వచ్చింది. ఏదేమైనాప్పటికీ అన్న క్యాంటీన్లు పునః ప్రారంభం చేయటం నిరుపేద వర్గాలకు ఎంతగానో మేలు జరుగుతుందని వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం ను పురస్కరించు కుని ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.

మంగళగిరిలో ఎమ్మార్పీఎస్ ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరి :ఎస్సీ వర్గీకరణ సమర్థిస్తూ సుప్రీంకోర్టు నిర్ణయంపై ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని కొత్త బస్టాండ్ వద్ద బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద నుండి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజీవన్ రావ్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలోని ఎమ్మార్పీఎస్ అను బంధ సంఘాలు ఆనంద సంబరాలను ర్యాలీలు మహా సభలతో మిఠాయిలను పంచుకొన్నారు. మంగళగిరిలో జరిగిన ఈ విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెస్సీ అధ్యక్షులు కల కోటి నాగేశ్వరరావు, చందోలు విక్టరీ పాల్, ఇందుపల్లి రామారావు, కోటి భాస్కరరావు ఏసుప్రభు శ్యామల, గుండె మెడ నాగేంద్రం, మన్నేపల్లి రాజేష్, పులి దాసు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అంశంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో దళిత నాయకులు శుక్రవారం సంబరాలు నిర్వహించారు. కేక్‌కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ వర్గీకరణకు పోరాటం చేసిన మాదిగ అమరులకు జోహార్లు అర్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పోలుమట్ల ప్రేమ్ కుమార్, యర్రగుంట్ల భాగ్యరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఈపూరి పెద్దబ్బాయి, పట్టణ కార్యదర్శి కొదమల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం'

ప్రజాశక్తి - మంగళగిరి

ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గుర్రం రామారావు శుక్రవారం మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకమని బీజేపీ ప్రభుత్వం కేవలం రాజకీయం కొరకే కుట్రపూరిత మైనటువంటి అంశానికి తెరలేపారని ఆరోపించారు. ఈ తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకమని ఇది కేవలం కులాల

అంబేద్కర్ సెంటర్లో నిరసన తెలియజేస్తున్న చిత్రం

మధ్య చిచ్చు పెట్టడానికి మాత్రమే బిజెపి ఉపయోగించిన ఒక అస్త్రం అన్నారు. దీన్ని అడ్డుపెట్టుకొని బిజెపి రాజ్యాంగాన్ని మార్చే దిశగా కూడా ప్రయాణం చేస్తుందని, మనుధర్మ శాస్త్రాన్ని మళ్లీ భారతదేశంలో అమలు చేయాలని చూస్తుందని విమర్శించారు. 2004లో వర్గీకరణ చెల్లదు అని చెప్పిన సుప్రీంకోర్టు ఇప్పుడు 2024లో రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేసుకోవచ్చని చెప్పటం ఏమిటని మాల మహానాడు ఐక్యవేదిక గా మేము అడుగుతున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పూర్తిగా ఆపే విధంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుర్రం రామారావు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వర్గీకరణ బిల్లును నిరసిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఈటె హనోక్, దార ప్రసాద్, గుర్రం ప్రకాష్, దొప్పల అభినాష్, జాన్, కోటేశ్వరావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

చిరుద్యోగులపై వేధింపులకు 5న నిరసన : సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు

చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు నిరసిస్తూ ఆగష్టు 5న కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకముందే చిరుద్యోగులైన యానిమేటర్లు, ఆర్పీలు, అంగన్వాడీలు, ఆశాలు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై మా పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి మా ఇష్టం వచ్చినట్లు చేస్తాం అని వేధింపులు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చిరుద్యోగులపై వేధింపులు పెరిగాయని, కొన్నిచోట్ల ఆత్మహత్యలు, మరికొన్ని చోట్ల ఆత్మహత్యాయత్నాలు జరుగుతున్నాయని వీటిని తక్షణమే నిలుపుదల చేయాలని ఆయన అన్నారు. ఐదేళ్లకు ఒకసారి ఈవిధంగా చిరుద్యోగులపై వేధింపులు జరగటం స్వేచ్ఛగా ఉద్యోగులు పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా చిరుద్యోగులైన స్కీంవర్కర్లు, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులపై జరుగుతున్న రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంలో అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

తెనాలిలో రిలయన్స్ డిజిటల్ ప్రారంభించిన హన్సిక

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బోస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రిలయన్స్ డిజిటల్ షోరూం ను ప్రముఖ తెలుగు సినీ కథానాయిక హన్సిక శుక్రవారం ప్రారంభించారు. తెనాలి ప్రజలకు రిలయన్స్ డిజిటల్ అందుబాటులోకి రావటం ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగమని ఆమె చెప్పారు. దాదాపు రెండు వేల రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. స్మార్ట్ ఫోన్లు, స్మార్ట్ టివిలు, వాషింగ్ మిషన్లు, ల్యాప్ ట్యాప్ తదితరాలను ఈఎంఐల ద్వారా కొనుగోలు అవకాశం ఉందని, ప్రారంభోత్సవ సందర్భంగా వివిధ రకాల ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో షోరూం మేనేజర్, సిబ్బంది, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ పద్మావతి

ప్రజాశక్తి - ఎఎన్‌యు :ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ ఇన్చార్జి డైరెక్టర్ గా ప్రొఫెసర్ పి. పద్మావతి శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. ఆమెకు పూర్వ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. చెన్నారెడ్డి భాద్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి. హెచ్. స్వరూపరాణి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. వీరయ్య, అడ్మిషన్ల ఇన్చార్జి డైరెక్టర్ డాక్టర్ పి. బ్రహ్మాజీ రావు, దూరవిద్య పరీక్షల ఇన్చార్జి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి. రామచంద్రన్, డీన్ ప్రొఫెసర్ ఎమ్. త్రిమూర్తిరావు పద్మావతికి శుభాకాంక్షలు తెలియజేశారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కో-ఆర్డినేటర్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో ఈనెల 1వ తేదీ నుంచి ప్రారంభమయిన డిగ్రీ 5, 6 సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షల కేంద్రాలను కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్. వి. కృష్ణారావు తనిఖీ చేశారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాలో ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం మంగళగిరిలోని వి.టి.జే.ఎం అండ్ ఐ.వి.టి.ఆర్ డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. కేంద్రాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను కల్పించడంలో అధికారులను అడిగి తెలుసుకున్నారు.

సెయింట్ ఆన్స్ ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ఎన్‌సిసి క్యాడెట్స్, ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు హెల్మెట్ వినియోగంపై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. నల్లపాడు పోలీసు స్టేషన్ సిఐ కె.వంశీధర్ విద్యార్థినులకు హెల్మెట్ వినియోగంపై, రోడ్డు భద్రతకు సంబంధించి తగు సూచనలు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రెవ.సిస్టర్ సంధ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్క పౌరుడూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జి.బాలశౌరెడ్డి, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ కె.సుస్మిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఐ.ఆదిలక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో, ప్రణాళికతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్, జేసీ, ఎ.భార్గవ్ తేజతో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో అతిథులు, ఆహ్వానితులకు, విద్యార్థులకు, ప్రజలకు వెర్వేరుగా సీటింగ్ ఏర్పాట్లు, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ప్రశంసా పత్రాలు అందించటం, ప్రభుత్వ శాఖల స్టాల్స్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. విధుల్లో అత్యంత ప్రతిభ కనపరుస్తున్న ఉద్యోగులకు అందించే ప్రశంసా పత్రాలకు సంబంధించి పేర్లను ఆగస్టు 8లోపు కలెక్టరేట్‌కు అందజేయాలన్నారు. సంక్షేమ పథకాలపై స్టాళ్ళను, శకటాలను ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ, మైక్రో ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ, చేనేత, జౌళిశాఖ , డీఆర్డీఏ , మెప్మా , ఉద్యాన శాఖ, స్కిల్ డెవలప్మెంట్ , మత్స్యశాఖ , సంక్షేమ శాఖల స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. హార్టికల్చర్, డ్వామా, విద్యాశాఖ, ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, హౌసింగ్, ఎంఐపి, డీఆర్డీఏ, మెప్మా, జిల్లా పరిషత్, సివిల్ సప్లయిస్, జియంసీ శాఖల అధికారులు శకటాల ప్రదర్శనకు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను చక్కగా తీర్చిదిద్దడంతో పాటు కార్యక్రమంలో డాగ్‌షోను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు , డిఆర్ఒ పెద్ది రోజా, ఆర్డిఓ శ్రీఖర్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చలపతి పార్మసీలో విద్యావైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఏఎన్‌యు వీసీ, ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు

చలపతి ఫార్మసీ కాలేజిల ఆధ్వర్యంలో స్థానిక లాంలోని కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న 17వ ఫార్మసీ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శుక్రవారం ప్రారంభం అయ్యింది. ఈ ప్రదర్శనను ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ కె.గంగాధర్, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, శ్రీచైతన్య విద్యా సంస్థల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ దుర్గాప్రసాద్, గుంటూరు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సెక్రెటరీ కె.చంద్రశేఖర్, నెల్లూరు నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ వర్మ పాల్గొని ప్రారంభించారు. చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఎన్‌యు వీసీ గంగాధర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి వైద్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర ముఖ్యమని, కావున ప్రతి ఒక్కరూ శ్రద్ధతో విద్యను అభ్యసించాలని, వ్యవస్థాపకులుగా, పరిశోధకులుగా ఎదగాలన్నారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ఒకప్పుడు ఔషధాల కోసం దేశం పరాయి దేశాలపై ఆధారపడేదని, 1995వ సంవత్సరం నుండి మన దేశం ఇతర దేశాలకు దీటుగా అభివృద్ధి చెందిందని, దానిక ఉదాహరణే కోవిడ్ వ్యాక్సిని అని చెప్పారు. నూతన ఆవిష్కరణల వల్లే మానవ ఆయుర్దాయం పెరిగిందని చెప్పారు. మరిన్ని నూతన ఉత్పత్తులతో దేశ ఖ్యాతిని మరింత పెంచాలన్నారు. అనంతరం అతిథులు ప్రదర్శనలో ఏర్పాటు చేసిన, ఔషధ తయారీలో వినియోగించే వివిధ రకాల నమూనాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు పాల్గొన్నారు.

ప్రజాపంపిణీ వ్యవస్థ బలోపేతంపై జేసీ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న జెసి భార్గవ్‌తేజ

ప్రజాపంపిణీ వ్యవస్థ బలోపేతం, ప్రక్షాళనపై జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అధికారులు పలు సూచనలు అందించారు. సంక్షేమ, వసతి గృహాలకు సరఫరా చేస్తున్న బియ్యం నాణ్యత పెంచాలని, కనీసం ఆరు నెలల పాతబియ్యం సరఫరా చేస్తే అన్నం ముద్దగా ఉండదని అధికారులు తెలిపారు.గోడౌన్ నుండి సరైన తూకంతో సరుకు పంపిణీ చేయాలని, మధ్యాహ్న భోజన పథకం మెనూలో కొన్ని మార్పులు చేస్తే ఎక్కువ మంది పిల్లలు భోజనం చేసే అవకాశం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు బిపిటి సరైన్ ఇప్పించాలని ఐసిడిఎస్ అధికారులు కోరారు. ఎండియు వాహనాల ద్వారా ప్రతి నెలా ఒకటో తేదీనే సరుకు అందించాలని, బియ్యం, పంచదార, కందిపప్పు, గోధుమ సరుకుల నాణ్యత పెంచాలని కోరారు. ఎల్‌పిజి సిలిండర్లు సరైన తూకంతో సరఫరా చేయాలని, ఎటువంటి అదనపు రుసుం వసూలు చేయకుండా గ్యాస్ ఏజెన్సీలను ఆదేశించాలని కోరారు. సమావేశంలో పౌరసరఫరాల కార్పొరేషన్, సాంఘిక సంక్షేమం, సమగ్ర శిక్ష, రైస్ మిల్లర్ల అసోసియేషన్, పప్పు దినుసుల వ్యాపారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ ఆర్‌డి సుచిత్రకు ఎపి హంస శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

నూతన ఆర్‌డి డాక్టర్ సుచిత్రకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న హంస నాయకులు

నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైద్య ఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ సుచిత్రను శుక్రవారం ఎపి హంస అసోసియేషన్ గుంటూరు జిల్లా, గుంటూరు సిటి యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వైద్యశాఖ ఉద్యోగుల శాఖలో పనిచేస్తున్న ఎంపిహెచ్‌ఎ-ఎఫ్ నుంచి ఎంపిహెచ్‌ఎస్-ఎఫ్‌గా, స్టాఫ్ నర్స్ ట్రైనింగ్ పూర్తి చేసి ఉన్న ఎంపిహెచ్ఎ(ఎఫ్)లకు స్టాఫ్ నర్సులుగా, స్టాఫ్ నర్స్ నుంచి హెడ్ నర్స్‌గా ప్రమోషన్లు చాలా కాలంగా చేపట్టలేదని, కావున చేపట్టాలని కోరారు. జిఒ 143 ద్వారా సర్దుబాటు చేసిన వారికి జీతాల సమస్య పరిష్కరించాలని, రెగ్యులర్ అయిన ఎంపిహెచ్ఎల జీతాల సమస్య పరిష్కరించాలని కోరారు. జిఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసుకున్న ఏఎన్ఎంలను వెంటనే సర్దుబాటు చేయాలని కోరారు. జెడిని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు నాగవర్ధన్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బి.కిరణ్, జిల్లా కోశాధికారి బి.వెంకటప్పయ్య, సిటీ ప్రెసిడెంట్ నరేంద్ర, జిల్లా వైస్ ప్రెసిడెంట్ షరీఫ్ మహమ్మద్, సిటి కార్యదర్శి శ్రీనివాసరావు, అంజిరెడ్డి, జిల్లా మహిళా సెక్రెటరీ ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.